ANDHRA BHOOMI Phone: Editorial — 74003 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111339

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి చందా రేట్లు

	పంపిణీ ద్వారా	పోస్టు ద్వారా	ఏజెంటు ద్వారా
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

వేలం అమ్మకం

మలక పేటలో గేదం సత్యనారాయణ సేటు రామ్‌చందర్ సేటు ఇల్లు, షాపులకు ఎదురుగా. 200 చ. గ. వైశాల్యం స్థలంలో నిర్మించివున్న 16-2-147/5 నెంబరు ఇల్లు 26-12-65 అది వారంనాడు ఉదయం 10 గంటలకు వేలం వేయబడును. రిజిస్ట్రేషన్ ముందుగానే స్వాధీనం చేయబడును. ప్రస్తుతం ఈ ఇల్లు ఆంధ్రప్రదేశ్ వైశ్యాస్ కార్పొరేషన్ వారిదైనది. 8000/-కు తనఖాలో వుంది రిజిస్ట్రేషన్ ముందు ఈ డబ్బు చెల్లించి తనఖా విడుదల చేయబడుతుంది.

కమర్ అండ్ కో, ఆక్షనీర్స్
23-2-540 హరిబౌలీ, హైదరాబాద్.

(BAP)

సంపుటి 6 ; సంచిక 84 ★ సికిందరాబాద్ 25-12-1965 శనివారం ★ 4 పేజీలు : 7 పైసలు

ధవళేశ్వరం బ్యారేజీకి జూలైలో శంకుస్థాపన

ఆయకట్టుదార్ల నుండి 10 కోట్లు విరాళం లభించగలదని అంచనా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 24

17 కోట్ల ఖర్చుతో ధవళేశ్వరంవద్ద గోదావరిపై నిర్మించనున్న బ్యారేజికి జూలైలో శంకుస్థాపన జరుగుతుంది

బ్యారేజి నిర్మాణాన్ని ఏడు పని కాలాలలో పూర్తి చేస్తారు.

మిశ్రా కమిటీ సిఫార్సు ననుసరించి ఈ నిర్మాణం జరుగుతున్నది.

ఈ బ్యారేజివల్ల లాభపడే ఆయకట్టు దార్ల నుండి యాభయేసి రూపాయల చొప్పున ఐదు వాయిదాలలో విరాళం వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఈ విధంగా 20 లక్షలమేర ఉన్న ఈ ఆయకట్టు ప్రాంతం నుండి 10 కోట్ల రూపాయలు వసూలవుతాయి

రేపు అయకట్టుదార్ల సమావేశం ఒకటి ధవళేశ్వరంలో జరుగుతుంది. మంత్రి ఎ సి సుబ్బారెడ్డి ప్రసంగిస్తారు.

ప్రపంచమంతటా క్రిస్మస్ వేడుకలు

లండన్, డిసెంబర్ 24 (రాయిటర్)

వియత్నాంలో యుద్ధరంగంలో కందకాలు మెక్సికొకైలు, ఒకటేమిటి జపాన్ నుండి బెరూసలమ్ వరకు నేల నాలుగు చెరగులా నేడు క్రిస్మస్ వేడుకలు ప్రారంభమైనవి.

క్రీస్తు జన్మస్థలం బెథెల్ హోమ్‌కు నేడు బాబాపు ఎనిమిది వేల మంది యాత్రికులు వచ్చారు. వీరందరూ నేటి రాత్రి ఇక్కడ జరిగే ప్రార్థనా సమావేశంలో పాల్గొంటారు.

లాక్కాలిక పోరాటవిరమణనుపురస్కరించుకొని వియత్నాం రణరంగంలో నేడు అమెరికా తదితర పక్షమదేశాలకు చెందిన వేలకొలది మంది సైనికులు ఆయుధాలను ప్రక్కకుపెట్టి క్రిస్మస్ నేడుకలలో పాల్గొన్నారు

అన్ని రంగాలలోనూ పోరాటంనిలిచిపోయినట్టు సైగాన్‌కుచేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

1968లో పాక్ అణ్వాస్త్ర పరీక్ష

న్యూఢిల్లీ డిసెంబర్ 24 (యు ఎన్.ఐ)

పాకిస్తాన్ తాను నిర్మించిన మొదటి అణ్వస్త్రాన్ని 1968 సంవత్సరంలో పరీక్షించవచ్చునని ఇక్కడ దౌత్య వర్గాల వారిద్వారా తెలుస్తున్నది.

చైనీస్, సార్వేజియన్ శాస్త్రజ్ఞుల సహకారంతో పాకిస్తాన్ ఇటీవలె అణు విచ్ఛేదాన్ని సాధించినది.

అణ్వస్త్ర నిర్మాణానికేగాక క్షిపణుల నిర్మాణానికికూడా పాకిస్తాన్ ఇప్పుడు కృషిచేస్తున్నట్టు తెలుస్తున్నది.

"కళాభిమానం జన్మతః రానవసరంలేదు"

గవర్నర్ ధారూరీళ్ళ అభిప్రాయం

హైదరాబాద్ డిసెంబర్ 24 (పి.టి.ఐ)

"కళలను అర్థం చేసుకునేశక్తి అవగాహన జన్మతః వచ్చే గుణాలు కావు, సాధనవల్లనే ఈ శక్తి సమకూరుతుంది" అని రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లే నేడు అన్నారు.

మన రాష్ట్రానికి చెందిన 27 మంది వర్ధమాన కళాకారుల కళా ఖండాల ప్రదర్శనను ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

సాలార్ జంగ్ మ్యూజియంలో ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశారు.

మృణ్మయశిల్పం, దారుశిల్పం, తైలవర్ణ చిత్రాలు మొదలగు అరవై కళా ఖండాలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు.

యూనివర్సిటీబిల్లులపై చర్చలకై యు.జి.సి.కి విద్యాశాఖకు ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల సంబంధించిన మూడు చట్టాలను సవరించడానికి ఉద్దేశించిన బిల్లుల విషయమై చర్చలు జరిపే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ డి. యస్. కొఠారిని, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ప్రతినిధినీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆహ్వానించారు.

కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా తమ మంత్రిత్వశాఖ ప్రతినిధిగా విద్యామంత్రిత్వశాఖలదనవు కార్యదర్శి శ్రీ టి. కె. చందిర మాణిని ఎన్నిక చెయ్యడం జరిగింది.

ఉన్నత విద్య విషయంలో దేశం అంతటా ఒకే ఉన్నత ప్రమాణాలను పాటించేటట్టు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, గ్రాంట్స్ కమిషన్ ప్రతినిధులతో చర్చలు జరపాలని లోగడ ముఖ్య మంత్రికి కేంద్ర విద్యా మంత్రి సూచించడం జరిగింది.

యూనివర్సిటీ బిల్లులపై జరిగిన రభస దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, గ్రాంట్స్ కమిషన్ మధ్య చర్చలు జరగడం మంచిదని ప్రధాని కూడా పార్లమెంటులో సూచించారు.

రైల్వేలలో నేరాలసంఖ్య తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

ఈ సంవత్సరం మొదటి తొమ్మిది నెలలలోనూ భారతరైల్వేలలో నేరాలు తగ్గాయి. నేరాలకు సంబంధించిన కేసుల సంఖ్య తగ్గడమే కాకుండా దొంగిలింపబడిన వస్తువులలో ఎక్కువ భాగం పట్టుకోవడం జరిగింది. ఈ సంవత్సరం జనవరి సెప్టెంబరు మాసాల మధ్య 1304 దొంగతనాలు జరిగాయి. అంతకు ముందు సంవత్సరం జనవరి-సెప్టెంబరుల మధ్య 1540 దొంగతనాలు జరిగాయి. ఈ సంవత్సరం మొదటి తొమ్మిది నెలలలో రూ 3,31,017-ల విలువచేసే దొంగిలింపబడిన రైల్వే సామగ్రులను తిరిగి పట్టుకోవడం జరిగింది.

క్రీస్తు తిరిగి శిలువ మోస్తారని జోస్యం

చికాగో, డిసెంబర్ 24 (ఏయఫ్.పి)

సమస్త చరాచర ప్రపంచంలో ప్రళయంవచ్చిభగవంతుడుతీర్పుచెప్పే తుదిరోజున క్రీస్తు తిరిగి అవతరించి తన భుజ స్కంధాలపై శిలువను మోస్తారు.

సైతానుపై అశ్వమేధం జరుపుతానికై జరుగుతూన్న తవ్వకాలలో లభించిన ఒక వ్రాత ప్రతిలో పై విషయం వ్రాసి యున్నది.

కాప్టిక్ భాషలోగల ఈ ప్రార్థన గ్రంథం లోస్టిక్ ఆరాధనామందిరంలో ఒక పూరుగులో లభించినది.

ఇంతవరకులభించినక్రైస్తవగ్రంథాలలోనూ అసు భుత్వంగా వచ్చిన క్రైస్తవగాథలలోనూ ఈ విషయం ఉల్లేఖనలేదని చికాగో విశ్వవిద్యాలయం ప్రాచ్య భాషా పరిశోధకుడు ప్రొఫెసర్ థామస్ జాకబ్సన్ తెలిపిన పండితుడు జాకబ్సన్ నేడిక్కడ తెప్పారు.

ఈ మందిరం క్రీస్తుశకం 8వ శతాబ్దంలో నిర్మించి యుంటారని ఆయన చెప్పారు.

గాంధీజీని విస్మరించడం శ్రేయస్కరం కాదు

విజయవాడలో స్మారక చిహ్నం ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి ఉద్బోధ

విజయవాడ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

గాంధీ పర్వతంమీద ఒక మొక్కను నాటి ఉద్యానవన పథకానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నిన్న రాత్రి ప్రారంభోత్సవం చేశారు.

మహాత్మాగాంధీకి స్మారక చిహ్నం నెలకొల్పడానికి పట్టణ మధ్యంలోనున్న 38 ఎకరాల వైశాల్యంగల ఈ పర్వతాన్ని గాంధీ స్మారకనిధివారు ఎన్నుకొన్నారు. ఇక్కడ ఒక స్థూపాన్ని, గ్రంథాలయాన్ని, వస్తు ప్రదర్శనశాలను ఒక పిల్లల ఉద్యానవనాన్ని నెలకొల్పుతారు. ఈ గ్రంథాలయంలో గాంధీజీ వివిధ రచనలు సేకరించి పెడతారు.

ఈ పర్వతంపై వివిధ వృక్షాలను కూడా పెంచాలని స్మారకనిధివారు నిశ్చయించారు. గతసంవత్సరం నవంబర్ మాసంలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గ్రంథాలయానికి, స్థూపానికి శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ గాంధీజీ జీవిత విశేషాలను ప్రపంచాలనూ, స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చేసిన త్యాగాలనూ డాక్టర్ జాకిర్ హుసేన్ వివరించారు.

గాంధీజీకి నన్ని హితులైన శిష్యుల్లో మానాకడనని ఉపరాష్ట్రపతి చెప్పారు. చుట్టూ లక్షలాది ప్రజలను ఈయాడున్న స్థితికి ఆయన తీసుకొచ్చారు. జాతిపిత ఆదర్శాలను ఆశయాలను నేను సర్వదా

(మిగతా 2వ పేజీలో)

ప్రజాక్షేమం కోసమే న్యాయవాదులు పాటుపడాలి

ఉపరాష్ట్రపతి సలహా

విజయవాడ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

న్యాయవాదులు ప్రజలపట్ల తమకుగల బాధ్యతలను గుర్తించి, కర్తవ్య నిర్వహణపట్ల శ్రద్ధవహించాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నిన్న ఇక్కడ చెప్పారు.

విజయవాడ న్యాయవాదుల సంఘం నిన్న మధ్యాహ్నం ఉపరాష్ట్రపతిని సన్మానించింది. సన్మానానికి జవాబు చెబుతూ, సమాజంలో డాక్టర్లు, న్యాయవాదులు అధిక సంఖ్యలో ఉండడం శుభదాయకం కానని తన గురువుచెప్పారని డాక్టర్ హుసేన్ అన్నారు.

తమ వృత్తిని కేవలం ధనార్జనకు మాత్రమే ఉపయోగించుకోకుండా ప్రజలపట్ల తమకుగల బాధ్యతలు నెరవేర్చి ఈ అభిప్రాయానికి ఆస్కారం లేకుండా చేస్తారన్న ఆశాభావం ప్రకటించారు డాక్టర్ జాకిర్ హుసేన్.

రామగుండం విద్యుత్ కేంద్ర నిర్మాణానికి ధనం చాలని పరిస్థితి

[ఆంధ్రభూమి ప్రతినిధి]
హైదరాబాద్, డిసెంబర్ 24

డాక్టర్ ధర్మతేజ రామగుండంలో నెలకొల్పుతూ ఉన్న విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రం విషయంలో ప్రతిబంధకాలు ఏర్పడుతూ ఉన్నవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పది కోట్ల రూపాయలు విలువ చేసే విదేశీ మారక ద్రవ్యాన్ని డాక్టర్ ధర్మతేజ సేకరించుకోగలిగారనీ, అయితే రూపాయల రూపంలో అవసరమయిన 8 కోట్ల రూపాయల పెట్టుబడిని సేకరించడంలో ఆయనకు కొంత చిక్కు ఏర్పడినదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

అయితే ఈ మొత్తంతో సమానమైన విదేశీ మారకాన్ని చెల్లిస్తే తామే ఈ పెట్టుబడిని సమకూర్చ గలమని రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ ధర్మతేజకు తెలియజేసినదని ప్రభుత్వం డాక్టర్ ధర్మతేజ సమాధానం కోసం వేచి యున్నదని ఆయన చెప్పారు

హుసేన్ సాగర్‌లో 'జలసుందరి', 'జలరమణి' విహారం ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 24

హైదరాబాద్ పౌరులకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ మరో విలాస విహార సౌకర్యం కల్పించింది. హుసేన్ సాగర్ సరస్సులో "జలసుందరి" "జలరమణి"లను ప్రవేశపెట్టింది.

నామ మాత్రమైన అద్దెపై ఈ రెండు మోటారుబోట్లలో పది నిమిషాలపాటు జలవిహారం చేయవచ్చు.

ఇది కేవలం ప్రారంభచర్య మాత్రమే ఇంకా కొన్ని బోట్లు, ఇంకా ఎక్కువ సౌకర్యాలు ఇక ముందు కల్పిస్తారు. నీళ్ళపై కాళ్ళకు చెక్కబద్దలతో తేలిపోవడంవంటి విలాస విహారాలుకూడా ప్రారంభిస్తారు.

ఈ బోట్లను మొదట ఉస్మాన్ సాగరులో నడిపారు. కాని అక్కడ కొన్ని మొసళ్ళు కనిపించడంవల్ల ప్రజలు ఈ విహారయాత్ర ప్రజలను ఎంత మాత్రం ఆకర్షించ లేక పోయింది.

ఈ వివరాలన్నీ సమాచార పౌర సంబంధాలశాఖ డైరెక్టర్ శ్రీ టి. రామచంద్రరావు తెలియజేశారు

రాష్ట్రపబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ఈ బోట్ల నిర్వహణ కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేశారు.

క్రిస్మస్ సందర్భంగా వియత్నామ్ యుద్ధం తాత్కాలిక విరమణ

సైగాన్, డిసెంబర్ 24 (రాయిటర్)

వియత్నామ్‌లో నేటి సాయంత్రం నుండి పోరాటం ఆగిపోయింది.

క్రిస్మస్ సందర్భంగా కాల్పులను విరమించాలని మొదట వియత్‌కాంగ్ దళాలవారు. ఆ తర్వాత దక్షిణ వియత్నామ్ అమెరికా సైన్యాల వారు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

యుద్ధ విరమణ జరిగిన రెండుగంటల తర్వాత రాత్రి 8 గంటల ప్రాంతంవరకు ఎక్కడా కాల్పులు జరిగినట్టు గాని, మరి తరమైన సంఘర్షణలు సంభవించినట్టు గాని వర్తమానం లేదని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

అమెరికా వర్గాల వారు 30 గంటల యుద్ధ విరమణను ప్రకటించారు.

వియత్‌కాంగ్ దళాలవారు 12 గంటల సేపు మాత్రమే పోరాటాన్ని విరమిస్తున్నట్టు ప్రకటించారు. 30 గంటల వ్యవధిలోపల వియత్‌కాంగ్ దళాలు ఎట్టి చర్యలు సాగించకపోతే యుద్ధవిరమణ గడువును పొడిగించే అవకాశం ఉన్నదనే వదంతులను అమెరికా అధికారి ఒకరి ఖండించారు. 25వ తేదీ అర్ధరాత్రి దాటిన ఒక్క నిమిషం తర్వాత మామూలు సైనిక కార్యకలాపాలు ప్రారంభమౌతాయని ఆయన చెప్పారు.

కంజర్‌కోటలో పాక్ సేనల కేంద్రీకరణ జరగరాదని హితవు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

కంజరకోట ప్రాంతంలో దళాలను కేంద్రీకరించే పని మానుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేసింది.

కచ్ యుద్ధ విరమణ ఒప్పందానికి ఇలా సేనల కేంద్రీకరణ విరుద్ధమని భారత ప్రభుత్వం హితవుచెప్పినది.

పాకిస్తాన్ హైకమిషన్‌కు పంపించిన ఒక లేఖలో పై విషయాలను పేర్కొన్నారు.

గత నెల 30వ తేదీన పాకిస్తాన్ కొందరు సైనికులను డింగ సురాయ ప్రాంతానికి పంపించిన సంఘటనను ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినది.

భారత తీరజలాలలోకి ప్రవేశించిన 8 మంది పాక్ జాలర్ల నిర్బంధం

కరాచీ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

కచ్ జిల్లా లోని నారాయణ సరోవర్ లో సావల్ పీర్ వద్ద భారత నిరజలాలలోకి అక్రమంగా ప్రవేశించిన మూడు పాకిస్తాన్ పడవలను ఈ పడవలలో ప్రయాణం చేస్తున్న 8 మంది పాకిస్తానీ జాలరులను వారి వద్దగల వలలను భారత గస్తీ నౌక "నయని" ఈ నెల 20 వ తేదీన స్వాధీనం చేసుకున్నది.

ఈ జాలరులను అరెస్టు చేశారు. అనుమతి గానీ, పాస్‌పోర్ట్ గాని లేకుండా భారతతీర జలాలలోకి ప్రవేశించినందుకు వీరిపై కేసు పెట్టారు.

తాష్కెంట్ సమావేశం విషయంలో పేచీలు లేవని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి టి ఐ)

తాష్కెంట్ సమావేశం విషయంలో పేచీ లేమీ రాలేదనీ, లోగడ నిర్ణయమైన ప్రకారం సమావేశం జరుగుతుందనీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ ప్రకటించారు.

జనవరి 8వ తేదీన తాష్కెంట్‌కు వెళ్ళేరనున్నట్టు శ్రీ శాస్త్రి తెలియజేసారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు తాష్కెంట్ చేరే తేదీనిబట్టి 4నగాని 5నగాని మొదటి సమావేశం జరగగలదని ప్రధాని వివరించారు.

శాంతిసౌధనం నుండి తిరిగివచ్చిన వెంటనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధాని పైవివరణ చేసారు.

తాష్కెంట్ సమావేశంపట్ల అనుసరించే వైఖరిని గురించి పత్రికా ప్రతినిధులు ప్రధానిని ప్రశ్నించారు. సమావేశంలో ఎట్టి పట్టుదల లేకుండా వ్యవహరిస్తారా అని అడిగారు.

"సమావేశమైనప్పుడు పట్టుదలలు పెట్టుకొనకుండా వ్యవహరించవలసినదే. ఏదైనా అక్కడ జరిగే చర్చలను బట్టి ఉంటుంది" అని ప్రధాని సమాధానం ఇచ్చారు.

మాస్కో వెళ్లిన విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ అక్కడ సోవియట్ నాయకులతో తాష్కెంట్ సమావేశం గురించి చర్చించగలరని ప్రధాని చెప్పారు. అవసరమైనప్పుడల్లా సోవియట్ ప్రధాని కొసిగిన్ కూడా సమావేశానికి హాజరు అవుతుండగలరని ఆయన చెప్పారు.

తిరుగు మార్గంలో తాను ఒకరోజు కాబూల్‌లో ఆగాలని అనుకుంటున్నట్టు శ్రీ శాస్త్రి వెల్లడించారు.

బర్మాలో నెవిన్‌తో జరిపిన చర్చలు ప్రయోజనకరమైనవని విలేకరుల ప్రశ్నలకు జవాబులిస్తూ ప్రధాని అన్నారు ఉభయదేశాల మధ్య ప్రత్యేక సమస్య లేవీ లేవన్నారు. ఇండియా-పాకిస్తాన్ యుద్ధం విషయంలో బర్మా తటస్థ వైఖరిని అనుసరించినదని, ఇంతకుమించి తాను ఏమి చెప్పినా బర్మా ప్రభుత్వాన్ని ఇరకాటపు పరిస్థితిలో పెట్టినట్లవుతుందనీ శ్రీ శాస్త్రి అన్నారు.

సోవియట్ ప్రధానితో స్వరణ్ సింగ్ చర్చలు

మాస్కో, డిసెంబర్ 24 (రాయిటర్)

ఇండియా విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ నేడు సోవియట్ ప్రధాని కొసిగిన్‌ను కలుసుకుని తాష్కెంట్ సమావేశాన్ని గురించి ఇతర అంతర్జాతీయ వ్యవహారాలనుగురించి చర్చలు జరిపారు.

ఉభయదేశాలకు సంబంధించిన విషయాలపై చర్చలు జరిగినట్టు "టాస్" ప్రకటించినది.

చర్చలు ఎంతకాలం జరగాలనే విషయంలో ఇండియాగాని, పాకిస్తాన్‌గాని గడువు పెట్టలేదని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

బహుశా పదిరోజులపాటు ఈ సమావేశాలు జరగవచ్చునని అనుకుంటున్నారు

తాష్కెంట్ సమావేశానికిగాను రష్యా విస్తృత సన్నాహాలు చేస్తున్నది. కరాచీ, న్యూఢిల్లీ నగరాలతో ప్రత్యేక రేడియో సౌకర్యాలనుఏర్పాటు చేసారు సమావేశం వార్తలను సేకరించడానికి వచ్చే పత్రికా ప్రతినిధులకు అవసరమైన కమ్యూనికేషన్ సౌకర్యాల విషయంలో కూడా సోవియట్ అధికార వర్గాలవారు శ్రద్ధ తీసుకుని పనిచేస్తున్నారు.

కేంద్ర ఎకాడమీ బహుమతుల ప్రదానం

న్యూఢిల్లీ, డిసెంబరు 24 (యు.ఎన్.ఐ)

కేంద్ర సమాచార మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు వివిధ కళాకారులకు సంగీత నాటక అకాడమీ బహుమతులను ప్రదానం చేసారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ స్వల్ప అస్వస్థతవల్ల బహుమతి ప్రదానం చేయడానికి రాలేకపోయారు. అందువల్ల ఎకాడమీ అధ్యక్షురాలు కూడా ఐన శ్రీమతి ఇందిరాగాంధి బహుమతులను అందజేసారు.

జనవరి నెలాఖరు నాటికి వార్షిక ప్రణాళికలు సిద్ధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరం 1963-67 వార్షిక ప్రణాళిక పెట్టుబడి మొత్తం 2050 కోట్ల మేరకు ఉండవచ్చునని తలుస్తున్నది.

ఇందులో 1150 కోట్ల రూపాయలను కేంద్ర పాలిత ప్రాంతాలలోను, కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడే పథకాలకు వినియోగిస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 900 కోట్ల మేరకు మొదటి సంవత్సర ప్రణాళికపై వెచ్చిస్తాయి. ఈ మొత్తంలో 500 కోట్లు రూపాయలను కేంద్రం రాష్ట్రాలకు సహాయంగా ఇస్తుంది.

రాష్ట్రప్రభుత్వాలు తమ అందుబాటులో ఉన్న 250 కోట్ల రూపాయలను, రాగల సంవత్సరంలో అదనపు పన్నుల ద్వారా సేకరించే 120 కోట్ల రూపాయలను ప్రణాళికా కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టినప్పటికి 30 కోట్ల రూపాయల లోటు ఏర్పడుతుంది. అలాగే కేంద్రం అదనంగా విధించే పన్నులలో రాష్ట్రాలు తమకు రావలసిన వాటా మొత్తం నుండి యీలోటును భర్తీ చేసుకోవచ్చునని తెలుస్తున్నది.

ప్రణాళికా సంఘం ఇంతవరకు 13 రాష్ట్రాల వార్షిక ప్రణాళికలపై అయా రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులతో చర్చలు జరిపినది

మహారాష్ట్ర, మద్రాస్‌వంటి కొన్ని రాష్ట్ర ప్రణాళికల స్థూలస్వరూపం నిర్ణయించడం జరిగినప్పటికి, పరికరాల లోటులను భర్తీ చేసుకోవడానికి చర్యలను రూపొందించవలసి ఉన్నది.

జనవరి నెలాఖరులోగా ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్ర ప్రణాళికలకు తుది రూపం ఇచి ఆమోదిస్తుంది.

నాలుగవ ప్రణాళికకు విదేశాల నుండి రాగల ఆర్థిక సహాయంపై అనిశ్చిత స్థితి ఇంకా తొలగక పోవడంతో 1966-67 ప్రణాళిక అమలు ప్రారంభం ప్రారంభించిన ఐదు నెలల తరువాత అనగా ఆగస్టు వాటికి నాలుగవ ప్రణాళిక స్వరూపం ప్రకటించవచ్చునని ప్రణాళికా సంఘం భావిస్తున్నది.

గత సెప్టెంబర్-అక్టోబరీలో భారత దేశం రావలసిన ప్రపంచ బ్యాంకు పరిశీలక బృందం ఫిబ్రవరిలో భారత దేశంలో పర్యటించి మూడవ ప్రణాళికలో సాధించిన పురోభివృద్ధిపై పరిశీలన జరుపుతుంది ఆ తరువాత ఏప్రిల్ నెలలో మరొక బృందం భారతదేశంలో పర్యటించి మన నాలుగవ ప్రణాళిక అవసరాలను అంచనా వేస్తారు.

నాలుగవ ప్రణాళికకు కనీసం 4000 వేలకోట్ల రూపాయల విదేశీ సహాయం అవసరమౌతుందని ప్రణాళికా సంఘం అంచనావేసింది.

రెండుకోట్ల ఖర్చుతో కాకినాడ రేవు అభివృద్ధికి నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబర్ 24

నాల్గవ ప్రణాళికా కాలంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కాకినాడ రేవును పెద్ద రేవుగా అభివృద్ధి చేస్తారని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

రాష్ట్రంలో రేవుల అభివృద్ధికై నాల్గవ ప్రణాళికలో 5 కోట్ల రూపాయలు కేటాయించారు.

మచిలీపట్టణం రేవు మధ్యతరహా రేవుగా అభివృద్ధి చేస్తారు.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పైవిషయం వెల్లడించారు.

ఈనెల చివరివారంలో కలకత్తాలో, రేవుల అభివృద్ధి కొరకు సమావేశం జరుగుతుందనీ, రాష్ట్రంలో రేవులలో ఎగుమతి దిగుమతి సౌకర్యాలను అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కోరగలదని ఆయన చెప్పారు.

ఇతర భాష్పాలకు ఆవిరిభారాన్యాలు ఎగుమతి చేయడానికి ఎరువులు దిగుమతి చేసుకోవడానికి కాకినాడ, మచిలీపట్టణం కాకినాడ రేవు. కృష్ణ పట్టణం మొదలగు రేవులు చక్కగా ఉపయోగపడగలవని ఆయన చెప్పారు.

ఈ రేవులను అభివృద్ధి చేస్తే రోడ్డు, రైలు మార్గాలపైగల రద్దీ తగ్గుతుందని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

కాకినాడ రేవు, కృష్ణ పట్టణంవంటి చిన్న రేవులను అభివృద్ధి పరచి బొగ్గు బియ్యాన్ని దిగుమతి చేసుకోవడానికి ఉపయోగించుకోవచ్చునని ఆయన సూచించారు.

మచిలీ పట్టణం రేవు అభివృద్ధికార్యక్రమాలను గురించి చెబుతూ ఈ రేవులో ప్రస్తుతం ఉన్న స్పిట్టింగ్ జార్ వల్ల చిక్కులు కలుగుతూ ఉన్నాయని ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే విషయంలో పూనాలో పరిశోధనలు జరుగుతూ ఉన్నాయనీ, ఈ రేవును అభివృద్ధి పరచాలంటే తొలుత రేవులో పూడిక తీయించాలనీ దీనికి కూడా ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

యుద్ధ చర్యలను సడలించవలసిన అవసరం లేదట

అయూబ్ ధోరణి

కరాచి, డిసెంబర్ 24 (రాయిటర్)

భారత వాయుసేనలు చేస్తున్న రెచ్చగొట్టే ప్రకటనల దృష్ట్యా పాకిస్తాన్ తన రక్షణ సన్నద్ధతను ఏ మాత్రం తగ్గించనవసరంలేదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నిన్న ఢాకాలో అన్నారు.

భారత-పాక్ దేశాలమధ్య పోరాట విరమణ అమలులోనికి వచ్చినంత మాత్రాన ప్రమాదం తొలగిపోలేదని కూర్చు పాకిస్తాన్‌లో పర్యటించడానికి వచ్చిన అయూబ్ అన్నారు.

ఏనుగు మార్కు
రీబిల్ట్ టైర్లు
డెక్కన్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ
ఫోస్ట్ బాక్స్ నెం. 123, రాణిగంజ్, సికిందరాబాద్
ఫోన్లు:- 72677, 72738, 74196 తంతి: TYRETREADS
పుష్లీబాలి, హైదరాబాద్, ఫోన్:- 84860-48-59
Ajanta CT/63-22.

పంచాంగం

శనివారం, 25 డిసెంబర్ 65

సుప్తమ్రీ భాద్రపద విశ్వావసు నామసంవత్సర పుష్యశుక్ల తదియరాత్రి (తెల్లవారు జామున) గం 8-42 నిలవరకు తదుపరిచవితి. ఉత్తరాషాఢ మధ్యాహ్నం గం.4-14 నిల వరకు. తర్వాత శ్రవణం పష్ఠం రాత్రి గం. 8-39 నిల నుండి గం 10-25 నిల వరకు.

ఉదయము వ్యాపారపు ఒప్పందములకూ బంధుమిత్రులనుండినహాయ పేక్షకూ ఉద్యోగ ప్రయత్నములకూ, ప్రయాణములకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, శుభము.

మధ్యాహ్న సాయం సమయములు బహురంగ సభలకూ, వ్యాపారసంబంధ విషయములకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, స్పెక్యులేషన్‌కూ శుభము వ్యాపార రంగం:- పౌడి లంగారములు నూనెలు. నూనెగింజలు, స్టాములు షేర్లు, ధరహెచ్చును. ప్రతి జనసమాన యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

శనివారం 25 డిసెంబర్ 65

బింబ ప్రతిబింబాల పరిణామ దశ

వార్తా పత్రికా వృత్తితో సంబంధం ఉన్న అమెరికన్ ప్రొఫెసర్ ఒకాయన మొన్న నగరంలో ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ, మనదేశంలోని పత్రికావర్గం పట్ల కొన్ని అభిప్రాయాలను వెలువరించారు. అవి చాలావరకూ సత్యమే కాదని ఎవరూ కాదనలేరు. అతే అవి ఆయన కొత్తగా కనిపెట్టిన విషయాలు కావు ఇక్కడి విషయజ్ఞులకూ విద్యావంతులకూ చిరకాలంనుండి తెలిసినవే ఆ లోపాలను తొలగించే ప్రయత్నం ఎందువల్ల జరగడం లేదంటే, ఒకే జవాబు చెప్పవలసి వస్తుంది ఆ మొత్తం జాతీయ జీవనంలోని తక్కిన లోపాలను తొలగించడానికి ఉండే అవరోధాలేమిటో, వీటికి ఉన్నే అవరోధాలు అడ్డు వస్తున్నాయి జాతీయ జీవన ప్రభావానికి అతీతంగా పత్రికలు వ్యవహరించడం అసంభవం ఆ ప్రొఫెసర్ స్వదేశమైన అమెరికాలో కూడా పత్రికావర్గం జాతీయ జీవన ప్రభావానికి లోంగి పోయి వ్యవహరిస్తున్న దేగాని అధిగమించలేకపోతున్నది

ఇటీవలి ఇండియా-పాకిస్తాన్ యుద్ధం విషయంలో అమెరికన్ పత్రికలు నిర్వహించిన పాత్ర ఎంత అవినీతికరమైనదో, ఎంతటి హీనమైన అసత్య ప్రచారానికి పాల్పడిందో మనకూ తెలుసు; వాళ్ళకూ తెలుసు. ఇక్కడి పరిస్థితులను విమర్శించడం తేలిక. తమదేశంలోని లోపాలను అంగీకరించడం కష్టం.

అదటుంచి, ప్రొఫెసర్ గారి ముఖ్య విమర్శలను పరిశీలించుదాము. భారతీయ పత్రికలు రాజకీయాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి, తక్కిన రంగాలను విస్మరిస్తున్నవి. స్వాతంత్ర్యానికి పూర్వం ఒక అవసరార్థం ఏర్పడిన అలవాటు. ఆ అవసరం తీరిపోయినా నేటికీ కొనసాగుతున్నది. ఎంత సేపూ రాజకీయాలే తప్ప ఆర్థిక. సాంఘిక. సాంస్కృతిక సమస్యల గురించి భారతీయ పత్రికలు శ్రద్ధ వహించడం లేదు.

ఆమాట నిజం. ఆయన ఏమర్శించారని మనం కొచ్చుకోనక్కరలేదు. సమాజం ఎలా గుంటే పత్రికలూ తదనుగుణంగానే ఉంటాయి. మనం రాజకీయాలకు ప్రాధాన్యమిస్తే అమెరికన్ పత్రికావర్గం నేరాలకూ, హత్యలకూ, సెక్సుకు సంబంధించిన అవినీతి సంఘటనలకూ, ఫ్యాషన్లకూ క్రీడారంగానికీ ఎక్కువ ప్రాధాన్యమిచ్చి పాఠకుడి చపలబారు అభిరుచులకు చక్కిలిగింతలు పెడుతుంది. ఆ సంప్రదాయం మనకింకా ఏర్పడలేదు. దానిని అనుసరించడం అవాంఛనీయం కూడా.

రాజకీయ వార్తలకు మితి మీరిన ప్రాధాన్యమిచ్చి తక్కిన జీవనరంగాలను మన దేశీయ పత్రికలు ఉపేక్షించడం ఒకరకంగా అనారోగ్య చిహ్నమేగాని, యిప్పట్లో ఆ సంప్రదాయం మారేటట్లు లేదు. అధికారంలో ఉన్న వారి ఉపన్యాసాలే ప్రముఖ వార్తలుగా చెలామణీ అవుతున్నాయి అందుకు బాధ్యత వహించవలసింది పత్రికావర్గ మొక్కటే కాదు. ప్రముఖ బాధ్యత అధికార నాయకులది. ప్రారేకాక, మేధావి వర్గాలు, వివిధ రంగాల కళాకారులు, విద్యావంతులు, ప్రజాసామాన్యం— అందరూ బాధ్యత వహించవలసి ఉంటుంది.

అంతవరకూ అజ్ఞాతంగా ఉన్న వ్యక్తి, మంత్రిపదవో, తత్తుల్యమైనదో, పొందేసరికి అమాంతం సర్వజ్ఞుడై కూర్చుంటాడు. నాట్య ప్రదర్శనకు, కావ్యావిష్కరణకు, పండిత సదస్సుకు, వైజ్ఞానికుల గోష్ఠికి, బుర్రకథకు, హరికథకు, ఉల్లిపాయల గిడ్డంగి నిర్మాణంశంకుస్థాపనకు-అన్నింటికీ అధ్యక్షత వహించి, ఉల్లిపాయల ప్రాశస్త్యం నుండి ఉపనిషత్తుల గొప్పతనం వరకూ అన్నింటి గురించీ అనర్గళంగా ఉపన్యసిస్తాడు.

అది ఆయన లోపంకాదు. ఆయా వర్గాలవారికి అధికారులే కావలసినప్పుడు ఎవరేం చేయగలరు? మన కళా, సాంస్కృతిక, మేధావి వర్గాల దౌర్బల్యమది. పైగా ప్రజలు కూడా అలవాటు పడిపోయారు. మంత్రిగారు కాని సినిమా స్టార్ గాని లేని సభ—ఎంత ముఖ్యమైనదైనా సరే—జనం రారు. ఆ రంగానికి సంబంధించిన విద్యావంతులే రారు!

సాంస్కృతిక పునరుజ్జీవన కార్యక్రమాలన్నీ అధికార రాజకీయవాదుల గుప్పెటలోకి పోయాయి. అంచేత అవకాశవాద తత్వం అన్ని రంగాలలోనూ పెరిగిపోయింది, ఈ పద్ధతి మంచిది కాదని చెప్పేవారికి మొట్టికాయలు తప్ప మరేమీ మిగలవు.

సరైన ప్రజాస్వామ్య విలువలు మన సంఘంలో యింకా ఏర్పడలేదు. ప్రతి రంగంలోనూ రాజకీయాలు ప్రవేశించి అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నప్పుడు పత్రికావర్గం రాజకీయాలకు కాకమరి దేనికి ప్రాధాన్యమిస్తుంది? పైగా, మేధావివర్గాలనూ, భావుకులనూ ఎల్లప్పుడూ దూరంగా ఉంచడమే ఒక పాలసీగా అధికారపార్టీ పెట్టుకున్నది. అంచేత ఆ వర్గాలలో క్రమంగా ఆత్మవిశ్వాసం పోయి, నిర్లిప్తంగా కాలక్షేపం చేస్తున్నవి. ప్రజాసామాన్యం పట్టించుకోవడం లేదు. నేడున్న సమాజ స్వరూపమే పత్రికలలో ప్రతిబింబిస్తున్నది. ఈ దుస్థితిని మార్చవలసిన బాధ్యత అన్ని వర్గాలపైనా ఉన్నది.

రాజకీయ పర్యావలోకనం

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు

మనప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలు ప్రారంభం నాటినుంచి ప్రభుత్వం రిజర్వుబ్యాంకు గ్రామీణ రైతాంగానకు పరపతి సౌకర్యాలు కల్గించుటకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. 1954 అఖిలభారత గ్రామీణ క్రెడిట్ సర్వే కమిటీతర్వాత. గ్రామాలలో సహకార పరపతి సంఘాలను స్థాపించి రైతాంగానికి పరపతి సదుపాయాలు కల్పించుటకు విస్తృతంగా కృషి జరుపుచున్నారు. అయినా ఈ సదుపాయాలు అన్నిగ్రామాలకు యింకా లభించలేదు. 1956-57 నుంచి 1959-60 వరకు కొనసాగించిన సర్వేరిపోర్టుల ప్రకారం ఈ సహకార సంఘాల పరపతి అన్ని రాష్ట్రాలలోను సమానస్థాయిలో లేవు. 1951-52 సంవత్సరంలో వ్యవసాయదారులకు లభించిన ఆర్థికసహాయం 3 శాతం ఉంటే 1961 సంవత్సరానికి 16 శాతం మేరకు పెరిగింది. మొత్తం మీద పరిశీలిస్తే, 52 శాతం పరపతి గుజరాతు, మహారాష్ట్ర, మద్రాసు, పంజాబు రాష్ట్రాలకు లభించింది. అంటే కొన్ని రాష్ట్రాలలో ఈ సహకార సంఘాల ఉద్యమం ముందడుగు వేస్తుంటే, మరికొన్ని రాష్ట్రాలు వెనుకంజ వేస్తున్నాయి. ఈ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించుటకు రిజర్వు బ్యాంకు గవర్నరు అధ్యక్షతక్రింద, సహకార రంగంలో నిపుణులైన వారితో ఒక గ్రూపును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1964-65 నాటికి ఈ గ్రూపు సమావేశమై, పరిస్థితులను పరిశీలించి. సహకార సంఘాలు వెనుకబడిన రాష్ట్రాలలో తాత్కాలికంగా వ్యవసాయ క్రెడిట్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయవలసిందిగా సూచనచేయటం జరిగింది. ప్రధానంగా రాజస్థాన్, అస్సాం, బెంగాలు, బీహారు, ఒరిస్సా రాష్ట్రాలలో సహకారసంఘాల ప్రాముఖ్యం చెప్పకోతగ్గట్టుగాలేదు. చాలా వెనుకబడిఉన్నాయి.

రాష్ట్ర క్రెడిట్ కార్పొరేషన్లు

వివిధరాష్ట్రాల సహకార సంఘాల మంత్రుల సమావేశం బొంబాయిలో జరిగినప్పుడు పై గ్రూపు చేసిన సూచనను ఆమోదించలేదు. దానికి కారణం స్టేటు క్రెడిట్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లయితే, రైతాంగానికి ఆర్థికంగా సహాయపడి జయప్రదంగా సాగినట్లయితే, సహకార సంఘాల ప్రాబల్యం తగ్గిపోయి నామరూపాలు లేకుండాపోతాయని, ఒకవేళ క్రెడిట్ కార్పొరేషన్లు విఫలం చెందినట్లయితే వాటి ఉనికి అనవసరమని భావించారు. సహకార సంఘాల అధికారులు కూడా యిదే భావాన్ని వెలిబుచ్చిముందుగానే వారివారి మంత్రులకు చెప్పుకొని జాగ్రత్తపడ్డారు. రైతాంగానికి సహకార సంఘాలే పరపతి సౌకర్యాలు కల్పించాలని, మరొకసంస్థ చేయరాదనే దురభిప్రాయంతో పడ్డారు. ఇతే రాజ్యసభలో స్టేటు ఆర్థికమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ క్రెడిట్ కార్పొరేషన్లు రైతాంగానికి అత్యావశ్యక పరపతి సదుపాయాలు కలుగచేయుటకు ఉపయోగపడునని, పంటలను వాటిగా తీసికొని ఋణాలు మంజూరు చేయడని భూమి తనఖా బ్యాంకుల రూపంలో మాత్రం ఉండవని తెలియచేశారు. తత్ఫలితంగా సహకార విషయం రాష్ట్రాలకు సంబంధించినదైనా కేంద్రం పెత్తనం వహించి క్రెడిట్ కార్పొరేషన్లను ఏర్పాటుచేయుటకు ప్రయత్నాలు తొనసాగిస్తుంది. ఈ ఈ సూచన రాష్ట్ర సహకార మంత్రులకు తల నొప్పిగా ఉన్న మరొక ఏజన్సీ ద్వారా పరపతికల్పించటం సంతోషించ తగ్గ విషయం. ప్రస్తుత ఆహార క్లిష్టపరిస్థితులలో. సకాలంలో రైతాంగానికి ఎట్టి సదుపాయాలు అందక నష్టమత మవుతున్న తరుణంలో యిట్టి సహాయం కల్పించటం మంచిది. ఒక్క సహకార సంఘాలే పరపతి సౌకర్యాలు కల్పించాలనే రాష్ట్ర సహకార మంత్రుల మొండి వాదన పిడివాదంగా పుంటుందిగాని సహేతుకంగా వుండదు. సహకార రంగంలోని లోటు జాట్లను సవరించి, అన్ని గ్రామాలలోను పరపతి సంఘాలను ఏర్పాటుచేసి, సమర్థవంతంగా నిష్పక్షపాతంగా పనిచేయించి తిరుణంలో రైతాంగానికి ఆర్థికంగా సహాయపడినచాలు. ఈ క్రెడిట్ కార్పొరేషన్ల అవసరత ఉండదు. నేటి ఉత్పన్నమైన గడ్డు పరిస్థితులలో ఎన్నిఏజన్సీల ద్వారా పరపతి సదుపాయాలు కల్పించుట కవకాశముంటుందో అన్నిటి ద్వారా రైతాంగానికి సహాయ పడితే మన వ్యవసాయ రంగం సత్వరంగా మూడుపువ్వులు ఆరుకాయలు కాస్తుంది."

ఆర్థిక రాష్ట్రాల్లో సహకార సంఘాలు అస్వస్థంగా ఉండడంవల్ల రిజర్వుబ్యాంకు ఆందోళనపడింది. 1963 జూన్ ముగింపునాటికి అస్సాంలో మూడువంతులు, ఒరిస్సాలో సగం సంఘాలు, పశ్చిమబెంగాలు, బీహారు, రాజస్థాన్‌లోని సంఘాలు అనిశ్చిత పరిస్థితిలో ఉన్నాయి. ఇచ్చిన రుణాలను రాబట్టలేక అనంతృప్తికరంగా పని చేస్తున్నాయి, 1962-63 సంవత్సరానికి పై అయిదు రాష్ట్రాలకు 57 శాతం లాభం వచ్చినట్లుగా తెలుస్తున్నది. 30 శాతం నష్టంలో నడుస్తున్నాయి. అంటే 30 లక్షలదాకా నష్టంతో నడుస్తున్నాయి.

కేంద్ర సహకార సంఘాలు

ఈ సహకార సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలకు పునాది వంటివి. అన్ని రాష్ట్రాలలోను సహకార బ్యాంకులున్నాయి. వీటి పెట్టుబడి మహారాష్ట్రంలో రు.78 పాయింట్ 33 కోట్లు. మద్రాసులో రు 5.7పాయింట్ 43 కోట్లు, గుజరాత్ రు 46 పాయింట్ 81కోట్లు ఉత్తరప్రదేశ్ రు46పాయింట్ 91 కోట్లు, ఆంధ్రప్రదేశ్ 84పాయింట్ 79 కోట్లు ఉన్నది. మిగతా రాష్ట్రాలలోని బ్యాంకుల పెట్టుబడి 37 పాయింట్ 13 కోట్లు మాత్రమే. దేశం మొత్తం మీద డిపాజిట్ల శాతం 36.4 ఉన్నది. సహకార రంగం విస్తృతంగా పెంచాలంటే డిపాజిట్ల సంఖ్య తగ్గా పెంచాలంటే, దీనికి కారణం రిజర్వు బ్యాంకనే చెప్పాలి. ఆర్థికంగా ఎంతో సహాయపడింది. ఏదేమైనప్పటికీ రిజర్వు బ్యాంకు యిచ్చే రుణాలను సహకార బ్యాంకులు సక్రమంగా వినియోగించుకొనక, సమర్థవంతంగా పని చేయకపోతే రిజర్వు బ్యాంకు కృషి నిష్ప్రయోజనం అవుతుంది. పెడ్యూల్డు బ్యాంకులు క్రెడిట్ సప్లయి చేయుటకు వీల్లేదని గ్రూపు కమిటీ సూచన చేసింది. ఇది ఏమత సమంజసంగా లేదు. పెడ్యూల్డు బ్యాంకులతోబాటు. ప్రతి రాష్ట్రం రాష్ట్ర కార్పొరేషన్లను ఏర్పాటు గావించి పరపతి సౌకర్యములు కల్పించటం శ్రేయోదాయకంగా పుంటుంది. మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతాలలో కూడా వ్యవసాయ సహకార పరపతి సంఘాలను ఏర్పాటుచేసి రైతాంగానికి సహాయపడటం ప్రోత్సాహకరంగా వుంటుంది. సహకార బ్యాంకులకిచ్చే సదుపాయాలన్నీ పెడ్యూల్ బ్యాంకులకు కూడయివ్వాలి గ్రామాలలో కూడా వాణిజ్య బ్యాంకులను ఏర్పాటు గావించాలి. ఇటీవల వాణిజ్య బ్యాంకులు విస్తరణ కార్యక్రమం అమలు జరపటం ముదావహం. గత పది సంవత్సరాలలో వాణిజ్య బ్యాంకుల సంఖ్య 1533 నుంచి 2163 మేరకు పెరిగింది.

సదుపాయాలు

రిజర్వుబ్యాంకు పెద్ద పెద్ద గ్రామాలను ఎన్నికచేసి ఆప్రాంతాలలో వాణిజ్య బ్యాంకులను ఏర్పాటుచేయాలి. ప్రారంభంలో నష్టంవచ్చినా, రిజర్వుబ్యాంకు అభివృద్ధి నిధిని ఏర్పాటుచేసి సహాయపడుటకు అవకాశముంటుంది. అప్పుడు గ్రామీణప్రాంతం రైతాంగానికి ఉపయోగంగాఉంటుంది. వాణిజ్యబ్యాంకులకు ఎక్కువ అవకాశమిస్తే, సహకార బ్యాంకులుమూలపడవతనుకొనటంభ్రమ. ఈ పద్ధతివలన పోటీపర్యవసాయకార్యక్రమాలు విరివిగాసాగి జయప్రదంగా నిర్వహించుటకు వీలుంటుంది. ఒకేచానికి గుత్తాధికారం వుండటం శ్రేయస్కరం కాదు. అది అనేక విపరీతాలకు దారితీస్తుంది. అన్నిరకాలైన ఏజన్సీలను ప్రోత్సహించి, పోటీని పెంచి, రైతాంగానికి ఇతోధిక పరపతి సౌకర్యాలను పెంచినట్లయితే దేశం అభ్యుదయమార్గంలో పురోగమిస్తుంది. ఆహార రంగం తదితర రంగాలలో స్వయంసమృద్ధిని సాధించుటకు వీలుంటుంది. ప్రభుత్వం యిట్టి చర్యలను ఎంతత్వరగా తీసికొంటే అంత మంచిది.

ఎస్. ఎస్. రావు

నెలాఖరున పాయ్ పదవీ విరమణ

కేంద్ర ప్రభుత్వ ఆహార విధానంలో మౌలికమైన మార్పులు అవసరమని ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 24 (యు.ఎన్.ఐ) ఆహారధాన్యాల కార్పొరేషన్ అధ్యక్ష పదవిని డాక్టర్ టి.ఎ. పాయ్ డిసెంబర్ 31వ తేదీనుండి విరమిస్తారు. అయితే కార్పొరేషన్ డైరెక్టర్లలో మాత్రం ఒకరుగా ఉంటారు.

పాయిని యేడాదిక్రితం కార్పొరేషన్‌చైర్మన్‌గా నియమించారు. తాము పదవిని విరమించడానికి కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతోవిభేదాలు రావడంవంటి కారణమేమీలేదని ఆయన అన్నారు.

తరువాత మూడేళ్లపాటు కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండమన్నారని అయితేతాముమాత్రం కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి విధానాలు రూపొందించే తొలి సంవత్సరం కాలంపాటు మాత్రమే బాధ్యతల నిర్వహణకు అంగీకరించినట్టు చెప్పారు.

గవర్నమెంట్ ఉద్యోగంలో చేరడం తమకు ఇష్టంలేదు గనుక గౌరవహోదాలోనే తాము కార్పొరేషన్ చైర్మన్‌గా వని చేశామని అన్నారు.

కార్పొరేషన్ భవిష్యత్ వ్యవస్థ గురించి ఇంకా ఎట్టినిర్ణయం తైకొనలేదని ఆయన అన్నారు. కార్పొరేషన్ ప్రస్తుత డైరెక్టర్లబోర్డులో మార్పులు ఉండే సూచనలులేవని ఆయన అన్నారు.

ప్రభుత్వ సహకారం

కార్పొరేషన్ పనిచేసిన గతయేడాది కాలంలో దీనికి సంపూర్ణ స్వతంత్రాధికార ప్రతిపత్తి ఉన్నదని, ప్రభుత్వంనుండి పూర్తిసహకారం లభించినదని పాయి అన్నారు.

ఉద్యోగుల నియామకం విషయంలో సైతం కార్పొరేషన్‌కు పూర్తిస్వేచ్ఛ ఇచ్చారని, ఎటువంటి ఒత్తిడులు వేయలేదని అన్నారు.

మామూలు పరిస్థితులు లేనిసమయాలలో ధరలను నిలకడగ ఉంచగలగడంలో ఆహారధాన్యాల కార్పొరేషన్ నిర్వహించగల పాత్ర కీలకమైనదని అన్నారు. కార్పొరేషన్ పాత్రను ఇంకా సరిగాఅర్థంచేసుకోవడంలేదని అన్నారు.

గత పన్నెండు నెలలలో కార్పొరేషన్ సాధించిన విజయాలను వివరిస్తూ త్వరలోనే ఒక ప్రకటన చేయగలనని పాయి చెప్పారు.

కంకాబాలాకాలంమసనుపీడించేమూచనలున్న ఆహారసమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలంటే కేంద్రం మరింత మౌలికమైన ఆహార విధానాన్ని అవలంబించడం అవసరమని ఆయన అన్నారు.

మున్సిపల్ వ్యవహారాల మంత్రికి ఖమ్మంలో పౌర సన్మానం

ఖమ్మం, డిసెంబర్ 24

ఆంధ్రప్రదేశ్ పురపాలక, అటవీశాఖా మంత్రి శ్రీ చెంచు రామానాయుడుకు ఖమ్మం పురపాలకసంఘం పౌరసన్మానం జరిపింది. సన్మాన పత్రంలో రోడ్లు, డ్రైనేజి, మార్కెట్‌స్థాల్స్ నిమిత్తం మూడు లక్షల రూపాయలు అవసరమున్నాయని అని అన్నగా యిప్పించమని కోరారు.

మంత్రి శ్రీ చెంచు రామానాయుడు ఉచితరీతిని సమాధానం యిచ్చారు. ప్రస్తుత మునిసిపల్ అధ్యక్షులు శ్రీ పొడవరపు వాహనరావు సన్మాన పత్రం చదివారు.

మునిసిపల్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు కృతజ్ఞతలు తెలిపారు.

కలమడుగు గ్రామంలో గ్రామలక్ష్మి శిబిరం

భీమవరం, డిసెంబర్ 24

భీమవరం పంచాయతీ సమితి బ్లాక్‌లోని కలమడుగు గ్రామంలో ఇటీవల మూడు రోజులపాటు జరిగిన గ్రామలక్ష్మి శిక్షణ శిబిరంలో సుమారు 60 మంది మహిళలు పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకం, చేతి పనులు కుటుంబనియంత్రణ, కోళ్ళ పెంపకం బలవర్ధక ఆహారము మొదలైన అంశాలపై వివిధ శాఖల విస్తరణాధికారులు ఉపన్యాసాలు యిచ్చారు. పొగరాని పొయ్యి, పెరటి తోటలు వేయుట, కంపోష్టు ఎరువుల తయారు చేయుట, మురికి గుంటల త్రవ్వకం మొదలైన వాటి ప్రదర్శనలు ముగ్గులు వేయుట, ఎంబ్రాయిడరీ. గృహాలంకరణ, పిల్లల ప్రదర్శనం ఆటల పోటీలు జరిగాయి.

వివిధ పోటీలలో గెలుపొందిన మహిళలకు మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి లలితమ్మ బహుమతులను అందచేశారు. ముఖ్య సేవిక వందనసమర్పణ చేశారు.

కలమడుగు మహిళా మండలి సభ్యులు దేశరక్షణ నిధికి 86-5 రూపాయల మొత్తాన్ని విరాళం యిచ్చారు.

యూనివర్సిటీల బిల్లులపై యు.జి.సి, కేంద్ర ప్రతినిధులతో త్వరలో ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ. డిసెంబర్ 24 (పిటిఐ)

ఆంధ్రరాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల సవరణ బిల్లులపై కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ ప్రతినిధులతోరాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుంది.

ఈ విషయంపై చర్చించడానికి హైదరాబాద్ రావలసినదిగా ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి యు.జి.సి. అధ్యక్షులు డాక్టర్ కొఠారి, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ప్రతినిధిని ఒకరిని ఆహ్వానించినట్టు తెలుస్తున్నది.

విద్యామంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ జి. కె. చందిరామణిని. హైదరాబాదులో చర్చలు జరపడానికి శ్రీ రాజ్లా వామిటేట్ చేశారు.

లండన్‌లో ఉపాధ్యాయ శిక్షణకై మహిళలకు స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 23

లండన్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యా సంస్థలో ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించి పట్టభద్రతానంతర డిప్లమా కోర్సు చదువుకోనే నిమిత్తం లండన్‌లోని భారతీయ మహిళా విద్యా వ్యవహారాల సంఘం ఇచ్చే స్కాలర్ షిప్పుల నిమిత్తం మహిళల వద్ద నుంచి దరఖాస్తులు సంపుకోవలసిందిగా కోరుతూ కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కేడొకి ప్రకటన చేసింది. 1966 సెప్టెంబరు నుంచి ఈ కోర్సు ప్రారంభిస్తారు. ఈ స్కాలర్ షిప్పులు ఒకసంవత్సరం పాటు ఉంటుంది. అభ్యర్థులు బి. ఏ. డిగ్రీ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో నూటికి 60 మార్కులతో ఉత్తీర్ణులై వుండాలి. ఉపాధ్యాయుడుగా కనీసం మూడు సంవత్సరాల అనుభవం వుండాలి. అభ్యర్థులు ప్రస్తుతం జార్జ్‌తాయుతమైన పదవులలో పనిచేస్తూ వుండాలి. ఇంటర్వ్యూలు భారతదేశంలో జరుగుతాయి

ఈ స్కాలర్ షిప్పుల క్రింద సంవత్సరానికి 300 పౌన్లు గ్రాంటు. విశ్వవిద్యాలయానికి చెల్లించవలసిన రుసుము ఇస్తారు. అయా అభ్యర్థులు మరొక 150 పౌండ్ల మేరకులయ్యే ఖర్చు సొంతంగా భరించాలి. రాను పోను ప్రయాణపు ఖర్చులు కూడా అభ్యర్థులే భరించాలి.

అర్హతలు కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పంపాలి. ఈ నెల 31 వ తేదీలోగా భారతీయ మహిళా విద్యా వ్యవహారాల సంఘానికి (18, గ్రాన్ చెస్టర్ స్క్వేర్, లండన్ ఎస్. డబ్ల్యు-1) పంపుకోవాలి.

ఉపరాష్ట్రపతి ఉద్బోధ

(1వ పేజీ తరువాయి)

మననం చేసుకొంటాయి.

ఈ ఉత్సవంలో పాల్గొన్నందుకు నాకు చాలాసంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

మహాత్మాగాంధీని, ఆయన అమూల్య బోధాలను చాలా మంది మరచిపోతున్నారు. దేశానికీ, దేశ ప్రజలకూ ఆయన చేసిన సేవను ఈ స్మారకచిహ్నాలు నిరంతరం గుర్తు చేస్తుంటాయి. గాంధీజీని ఆయన ప్రబోధాలను హృదయాల్లో సుప్రతిష్ఠితం చేసుకోవడమే ఆయనకు సముచితమైన స్మారకచిహ్నమని ఆయన చెప్పారు.

వేదం, కురాన్, బైబిల్ సూక్తుల ఉచ్చారణతో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైంది.

గాంధీ స్మారకనిధి ఆంధ్రప్రదేశ్ శాఖా కార్యదర్శి శ్రీ కె. హరాయణ రావు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఈ స్మారక నిర్మాణానికి ప్రధాన సూత్రధారి కేంద్ర జలవిద్యుత్ మంత్రి డాక్టర్ కె.ఎల్.రావు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. చెట్లు నాటడం కోసం ఈ పర్వతాన్ని పది విభాగాలుగా విభజిస్తారు.ఒక్కొక్క విభాగంలో 116 చెట్లు నాటుతారు. మొదటి విభాగంలో ఒక మొక్కనాటి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రారంభోత్సవంచేశారు. ఈ మొక్కల ఖరీదుకు వాటిని పెంచి పోషించడానికయ్యే ఖర్చుకు విరాళాలివ్వడానికి చాలా మంది ముందుకు వచ్చారని ఆయన చెప్పారు.

విజయవాడ నుండి భద్రాచలానికి సరాసరి బస్సులు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు

విజయవాడ, డిసెంబర్ 24

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు భద్రాచలం వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం, కృష్ణా జిల్లా ఖమ్మం జిల్లాలోని వివిధ కేంద్రాలనుండి సరాసరి బస్సులు నడపాలని రోడ్ ట్రాన్స్‌పోర్టు సంస్థ ప్రతిపాదించినది. ఈనెల 24 వ తేదీ నుండి జనవరి 6వ తేదీవరకు యీ సరాసరి బస్సు సర్వీసులను ఏర్పాటుచేసినట్టు పత్రికా ప్రకటన ద్వారా తెలియచేశారు.

విజయవాడ, మచిలీపట్నం, నూజివీడు, తిరువూరు, జగ్గయ్యపేట, ఖమ్మం, మధిర, అశ్వారావుపేట, కొత్తగూడెం, పర్ణశాలనుండి భద్రాచలంకు సరాసరి బస్సులు నడుస్తాయి.

మంగళగిరిలో జరిగే జాతర సందర్భంగా పట్టేనెల 28 తేదీలలో విజయవాడ—మంగళగిరి—గుంటూరు మధ్య పది బస్సులను అదనంగా ఏర్పాటుచేశారు.

ప్రజావాణి

స్వచ్ఛంద సేవాదళాలు: సర్పంచులు

అయ్యా

గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాలకు సర్పంచ్. ఉపసర్పంచులను దళపతులు, ఉపదళపతులుగా ప్రభుత్వం నియమిస్తున్నది. సాధారణంగా గ్రామపంచాయతీల సర్పంచ్ ఉపసర్పంచ్‌లు ఎంతో వృద్ధులై ఉత్సాహం లేనివారైనందున, వీరి నేతృత్వంలో రైఫిల్ శిక్షణ పొందడం యువకులకు ఇబ్బందికరంగా ఉంటుంది.

గ్రామాలలోని యువజనంలో శారీరక దార్ఢ్యం, విద్యావిశేషాలు కలిగియున్న యువజనులనే దళపతి.ఉప దళపతులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పలబోతారం ఎ. లక్ష్మారెడ్డి
దళపతి

* * *

ఆర్. టి. సి. బస్సుల అయోమయ స్థితి

అయ్యా!

మంచిరాలనుండి అనిపాబాదు, చున్నూరు నుండి మంచిర్యాల వరకు రాత్రిపూట వెళ్లే బస్సులు లైట్లు లేకుండానే నడపడం ఆర్. టి. సి. వారికి. అలవాటు అయిపోయింది. రాత్రి ప్రయాణీకులు ఈ లైట్లులేని బస్సులయందు ప్రయాణము చేయుటకు భయపడుచున్నారు. కొన్ని జిల్లాలలో బస్సులు పడిపోవడం. దిన దినం వార్తా పత్రికలలో చదువుతూనే ఉన్నాము. ఈ దీపాలు లేని బస్సులు అనిపాబాదు నుండి చెన్నూరు మీదుగా మంచిర్యాలకు రావడం చూస్తూ కూడా ఆర్. టి. సి. అధికారులు మౌనం వహించడం చాలాశోచనీయం. మంచిర్యాల, అనిపాబాదు డిపోలలో మెకానిక్స్ యుండికూడా బస్సులను "రిపేర్ చేయక పోవడం ప్రయాణీకులు ఆడిగితే సరిఅయిన సమాధానం యివ్వక పోవడం చాలా విస్మయాన్ని కల్గిస్తోంది. కావున ఈ విధంగా లైట్లు లేకుండా బస్సులు నడిపే వారిపై ప్రభుత్వము వారు వెంటనే తగుచర్యతీసుకోవాలని విజ్ఞప్తి.

మంచిర్యాల ఆవాల శంకరయ్య
ఉపకార్యదర్శి ఐ.ఎన్.టి.యు.సి.

* * *

ఏదులబాద్‌లో విద్యుత్ సరఫరా

అయ్యా!

ఏదులబాద్ గ్రామంలో వ్యవసాయ భూములకు తగినంత నీరు అందక పోవడంవల్ల గొట్టపు బావులను ఉపయోగించడం జరుగుతున్నది.

ఈ గొట్టపు బావులకు విద్యుచ్ఛక్తి సరిగా సరఫరా కావడమేలేదు. ఇదివరకు కొన్ని మాసాల వరకు రోజుకు రెండు గంటలపాటు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతూండేది. ఏదులబాద్ మరియు దాని పరిసర ప్రాంతాలలో వందలకొద్దీ ఎకరాల భూముల సాగుబడికి ఆ రెండు గంటల గడువు సరిపోవడంలేదని, ఈ గడువు పొడిగించాలని రైతులు పలుసార్లు ప్రభుత్వాధికారులతో మొరపెట్టుకొన్నారు. ఇందుకు ఫలితంగా ఇప్పుడు సరఫరా అయ్యే సమయాన్ని తగ్గించడమేగాక అర్ధరాత్రి సుమారు 11, 12 గంటల మధ్యన విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం ప్రారంభించారు.

దీనివల్ల రైతులకు వ్యవసాయ కూలీలకు చెప్పలేనన్ని అవస్థలు, ఇబ్బందులు కలుగడమేగాక, ఇతర పనులన్నీ వదలిపెట్టి ఈ విద్యుత్ సరఫరా గురించి నిరంతరంగా భావిగడ్డలపైన నిరీక్షిస్తూ ఉండవలసి వచ్చింది.

వాణిజ్యభూమి

నేషనల్ రేయాన్స్, ఇండియన్ ఐరన్స్ షేర్ల ధర పెరుగుదల

బొంబాయి, డిసెంబరు 24

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో కొన్ని ప్రముఖ కంపెనీల వాటాలధరలు పెరుగుదల చూపాయి. నిరాశంగా ప్రారంభమైన ఈక్విటీ షేర్ల ధరలు క్రమేణా మరింత పెరుగుదల చూపాయి. ముఖ్యంగా నేషనల్ రేయాన్స్, ఇండియన్ ఐరన్స్ వాటాలలో ఈ పెరుగుదల ఉన్నా హెచ్చుస్థాయిలో ఈ పెరుగుదల అరికట్టబడింది.

ముగింపుధరలు (డిసెంబర్ 24

స్టీల్స్:- తాతా అర్డినరీ 186 50 ఇండియన్ ఐరన్ 23-82.

టెక్స్టయిల్స్:- బొంబాయి డైయింగ్ 51-00 సెంట్రల్ ఇండియా 44-50, సెంచరీ 485-50, ఇండియా యునైటెడ్ అర్డినరీ 6-40, ఇండియా యునైటెడ్ వాయిదా 0-68, కోహినూర్ 246-00, స్టాండర్డ్ 361-00, స్వదేశీ 187-00,

మిశ్రమజాబితా,- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 146-75 బేలాపూర్ సుగర్ 168-00, బొంబాయి బర్మా ట్రేడింగ్, 40-10, బొంబాయి పెట్రోల్ 1-42, ఇండియన్ టాపర్ 2-66 నేషనల్ రేయాన్స్ 875-00 హిందుస్తాన్ మోటార్స్ 14-44 ప్రీమియర్ ఆటో 78-80, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 216-50, సిండియా 12-24, తాతా కెమికల్ 17-68, తాతా లో కో 203-00, వోల్టాస్ 188-00, ముకుంద్ ఐరన్ 18-24, భటాన్స్ 181-25. తాతా మిల్స్ 38-00, ఒరిస్సా సిమెంట్ 10-08, శివదాస్‌పూర్ 17-00, తాతా ఆయిల్స్ 44-00, వాల్‌చంద్ నగర్ 147-00, విమ్‌కో 185-00.

యూనిట్ రేటు

బొంబాయి, డిసెంబర్ 24

సోమవారంనాడు (27వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపుధర 10-15, తిరిగి కొనుగోలు ధర 10-00.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, డిసెంబరు 24

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిగా ఉంది. అన్ని కంపెనీల వాటాలధరలు క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపుధరలు (డిసెంబర్ 24)

అర్డినరీ వాటాల జాబితా:-

టెక్ స్టయిల్స్:- ఆజంజాహి 44-0 డి.బి.ఆర్. 72-00 ఎమ్. ఎస్. కె.1-87 సిర్ సిల్క్ 4-87, ఉస్మాన్ షాహి 44-0 సూర్యలక్ష్మి 10-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-0 సెన్‌గన్ టెక్ స్టయిల్స్ 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 10-00 ఇంజనీరింగ్స్. ఆంధ్రాఫౌండ్రీ 10-00 అల్విన్ మెటల్ 10-25.

కెమికల్స్:-బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40. కోరమండల్ ఫెర్టిలైజర్స్ 10-12. హిందుస్తాన్ పోలిమర్స్ 100-00 హిందుస్తాన్ పోలిమర్స్ కొత్త భాగం చెల్లించినది 50-00

కమికల్స్:-

కెమికల్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ 15-00

మిశ్రమజాబితా: హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75. ఆస్బెస్టాస్ సిమెంట్ 40-00 పన్యమ్‌సి మెంట్ 100-00 హైదరాబాద్ పోటరీస్ 12-00. ఇండియన్ డెటోనేటర్స్ 100-00. ఇండియన్ డెటోనేటర్స్ కొంతభాగం చెల్లించినది 50-00. ఆటో ఫిన్ లిమిటెడ్ 46-50. విర్పూర్ పేపర్ 11-00. నిజామ్ సుగర్ 58-40.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00. 4 3/4 శాతం (1974) 88-00, 4 1/4 శాతం (1970) 88-5) (1972) 88-00, 4 శాతం (1967) 94-00. (1969) 94-00. 1971) 86-00. 5 1/4 శాతం (1976) 98-00

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1-4 శాతం (1970) 92-00 4 3-4 శాతం (1975) 94-00. (1976) 98-00.

డిబెంచర్లు:- తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా.-

నిజామ్‌సుగర్ 5 శాతం 18-76. నిజామ్‌సుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 82-76. వజీర్ సుల్తాన్ 7 శాతం 87-00, పన్యమ్‌సిమెంట్స్ 9.3 శాతం 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5 శాతం 100-0 మార్యలక్ష్మి 9.5 శాతం 100-00. సెన్‌గన్ టెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-0

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00. ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 24

రెడీ ధరలు:-

ఆముదాలు 114-00 ఆముదం 24-50, వేరుసెనగ 128-00, వేరుసెనగ నూనె 82-00. వేరుసెనగ కేకు 36-00.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, డిసెంబరు 24

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిగా సాగి వేరాలు మూడు కంపెనీల వాటాలకే పరిమితమైనాయి.

ప్లాంటింగ్స్‌లో బ్లూ మౌంటెన్స్ వాటాల ధర 2 పైసలు పెరగగా బొకార్ లానీవ్యాలీ వాటాల ధర 4 పైసలు తగ్గింది.

టెక్ స్టయిల్స్ నిర్లక్ష్యం చేయబడ్డాయి.

మిశ్రమజాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాలధర 4 పైసలు పెరిగింది.

ముగింపు ధరలు (డిసెంబరు 24)

వాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 8-50, బ్లూమౌంటెన్ 2-20. మలబార్స్ కన్సాలిడేటెడ్ కాఫీ 2-15,6 బొకార్ లానీవ్యాలీ 3-60: పెరియకరమల్లై 9-50: లక్ష్మి 117-00; మధుర 33-25: సౌత్ ఇండియా విస్కోస్ 101-50. తిరువాన్కూరు రేయాన్స్ 12-25: అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-00: అశోక్ లీల్యాండ్స్ 5-85: దాల్మియా సిమెంట్ 12-00: ఇండియా సిమెంట్ 4-93: మెట్టూరు కెమికల్స్ 15-10.

నగదు జాబితా సెక్యూరిటీలు:-

భారతి ప్రింటర్స్ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00 4 1-2 శాతం (1986) 99-00: మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 పాళ్ళు శాతం (1970) 92-80. 4 పాళ్ళు శాతం (1972) 88-50 4 పాళ్ళు శాతం (1974) 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 141-00. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 136-00 పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-47.

సుగర్స్:-ఆంధ్రా 10-70. కాసేర 86-00, జి.ఎం.డి. 28-70 ఇ. సి. పి. 20-50 మైసూర్ 18-25.

రబ్బరీ:-కైలాస్ 4-35 మలంకరా 15-37 రాజగిరి 34-75 పైమంద 34-20

టీ:-దేవటాలా 28-50, హైరేంజ్ 18-12, హైల్యాండ్

సత్తెనపల్లిలో చిత్రకళ పోటీలకు సన్నాహాలు

(ఆంధ్రభూమి విలేకరి)

సత్తెనపల్లి, డిసెంబర్ 24

స్థానిక నాగార్జున కళాసమితి ఆధ్వర్యాన ఇక్కడ వచ్చేనెలలో జరుగనున్న రాష్ట్ర చిత్రకళ పోటీల సందర్భంలో అవసరమైన ఏర్పాట్లు చేయడానికై క్రింది వారితోటి ఒక సన్నాహక సంఘం ఏర్పాటైనది గౌరవాధ్యక్షుడు శ్రీ టి. సుబ్బారాయుడు అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీమతి టి. సాధువమ్మ శ్రీ కె. సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి శ్రీ డి ఆర్. ఆంజనేయులు కార్యదర్శి కుమారి ఎన్. ఎ. మంగతాయారమ్మ. సహాయ కార్యదర్శి శ్రీమతి జి. జ్ఞానసుందరమ్మ. కోశాధికారి శ్రీ డి. ఆంజనేయులు కన్వీనర్ శ్రీ యం. ఖాన్. మరి 9 మంది సభ్యులుగా ఎన్నికైనారు

స్నాతకోత్సవ విశేషాలు రేడియోలో ప్రసారం

హైదరాబాదు డిసెంబరు 24

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ విశేషాలపై ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచి ఒక నివేదిక ఈనెల 26వ తేదీ రాత్రి 10 గంటలకు ప్రసారం అవుతుంది. ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ వి. కె. ఆర్. వి. రావు స్నాతకోపన్యాసంతాలూకు విశేషాలను గురించి కూడా ఈ నివేదికలో వినవచ్చును.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం 'ఎ' 'బి' లు రెండింటినుంచీ కార్యక్రమం ప్రసారం అవుతుంది.

14-92, వాన్‌ముఖ్ 25-85. పార్క్ సైడ్ 23-72. పీర్ మేడ్ 23-00. యునైటెడ్ నీలగిరి 18-37

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 17-37. రాజేంద్ర 11-75.

టెక్ స్టయిల్స్:- బెంగుళూరు వులెన్, 246-00. బకింగ్‌హామ్స్ 286-00; కోయంబత్తూరు కాటన్ 145-00. కోయంబత్తూరు పయోనీర్ 185-00; ధనలక్ష్మి 172-00; మెట్టూరు 188-00. ప్రీమియర్ 248-00; రాజలక్ష్మి 78-00 వానంత 188-00; వేంకటేశ 134-00.

సిమెంట్స్:-ఒరిస్సా 10-30.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-15; తిరువాన్కూరు కెమికల్స్ 18-12.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00; ట్యూబ్ ఇన్వెస్ట్మెంట్ 168-00.

మిశ్రమజాబితా:- విన్ని 257-00; కార్బొరండమ్ 174-00. మద్రాసు రబ్బర్ 6-20; ప్యారికన్ఫెక్షనరీ 2-52; రాయ్‌లీ ఇండియా 111-00; టెక్స్ టూల్స్ 95-00; యునైటెడ్ బ్రెవరీస్ 18-12; వెస్టరన్ ఇండియా స్లీపర్స్ 165-00.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్‌అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలోల గ్రాముల తూకం

శుక్రవారం 24-12-1965

పసుపు	100-00	138-00
కందులు	80-00	85-00
ఎర్రకందులు చిన్న	78-00	80-00
పెసలు	86-00	93-00
మినుములు	76-00	81-00
శనగలు	140-00	145-00
ఉలవలు	62-00	65-00
బెల్లం	43-00	55-00
మిర్చి	165-00	320-00
చింతపండు	170-00	275-00
ఉల్లిగడ్డ	24-00	34-00
గోధుమలు	140-00	150-00
ఎర్రగోధుమలు	115-00	120-00
మక్క గోధుమలు	115-00	120-00
కుసుమలు	103-00	106-00
నువ్వులు	170-00	205-00
యిలాతిపలకుచిన్న	128-00	132-00
పెప్పర్ బస్తా	168-00	171-00
ఆముదాలు	105-00	110-00
ప్రత్తిగింజలు	68-00	70-00
పెద్దకందిపప్పు	114-00	117-00
చిన్నకందిపప్పు	100-00	107-00
మినప పప్పు	95-00	103-00
పెసరపప్పు	115-00	119-00
పరిపెసరపప్పు	112-00	116-00
గసగసాలు	180-00	214-00
చింతపిక్కలు	110-00	115-00
సూపెర్ (10కిలోలు)		32-50

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 24-12-1965

పండు రేటు	317-00
లవంగాలు	403-00
పుదీన	92-00
పాదరసం	9200
కర్పూరం	27-00
మిరియాలు	208-00
కొబ్బరి సూపెర్	

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	78-00
నూనె	77-00
కోరమాండల్ రెడీ	79-00
అలిసె చిన్నవి	63-00
అలిసెనూనె రెడీ	28-50
ఆముదాలు మద్రాసు	50-00
ఆముదాలు పెద్దవి	49-50
వేరుసెనగ నూనె	82-60
అలిసె పెద్దవి రెడీ	64-50
ఆముదం (మొదటి)	24-25
ఆముదం (రెండవ)	21-25

కొన్నిచోట్ల గోధుమ ధరల తగ్గుదల

ధాన్యాల సరఫరాకు అమెరికా అంగీకరించినట్టు ప్రకటన వెలువడిన ప్రభావం

న్యూఢిల్లీ, డిసెంబర్, 24

యు ఎన్. ఐ

కరువుపరిస్థితి అధిగమించడం కోసం అమెరికా ఇస్తున్న 150 లక్షల టన్నుల ధాన్యం మన రాష్ట్రాల అధికోత్పత్తి కృషిని దెబ్బతీసే ప్రమాదం ఉన్నదని. రాష్ట్రాలలో అలసత్వం ప్రారంభం కావచ్చునని ప్లానింగ్ కమిషన్ ఆందోళన చెందుతున్నది

అత్యవసరంగా స్వయం సమృద్ధిని సాధించాలనుకుంటున్న మన కృషి మందగించవచ్చునని, వచ్చే సంవత్సరం బడ్జెట్ లలో వ్యవసాయం కోసం కేటాయించే నిధులు మరొకదానికు ఉపయోగపడే ప్రమాదం ఉన్నదని అనుకుంటున్నారు.

అమెరికా మన దేశానికి ధాన్యం ఇస్తానన్నదం వల్ల పంజాబ్ ఢిల్లీ మార్కెట్ లలో ధరలు కొంత తెబ్బతిన్నాయి.

జలంధర్ లో క్వింటాల్ గోధుమధర మూడు నుండి ఐదు రూపాయల వరకు తగినది.

ఢిల్లీలో క్వింటాల్ గోధుమధర ఐదు రూపాయలు పడిపోయినది.

బొంబాయిలో మార్పేమీలేదు.

ఢిల్లీలో కాయ ధాన్యాల ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి.

అమెరికా ప్రకటనకుముందు తర్వాత కూడా ఆహార ధరల పరిస్థితి స్థిరంగానేఉన్నదనీ, తీవ్రమైన తేడాలేమీలేవనీ అఖిల భారత ధాన్యం వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీహరిప్రేమజీ అన్నారు.

తనుగుల గ్రామం టీచర్ల విరాళం

హనుమకొండ, డిసెంబర్ 24

హనుమకొండ తాలూకా తనుగుల గ్రామంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాల్గవతరగతి ఉద్యోగులు దేశ రక్షణనిధికి ఒకరోజు వేతనం 60 రూపాయల మొత్తాన్ని విరాళం యిచ్చారు. వారు ఈ మొత్తాన్ని కేంద్ర రక్షణమంత్రికి పంపు జవానుల కుటుంబాల సహాయనిధికి వినియోగించవలసిందని కోరారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం తూర్పు పాకిస్తాన్ ప్రజల ఆందోళన

న్యూఢిల్లి, డిసెంబరు 24

అత్యవసర పరిస్థితి ఏర్పడిందన్న సాకుతో సైనిక పరిపాలన కొనసాగిస్తున్నప్పటికీ తూర్పు పాకిస్తాన్ ప్రజలు ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలనీ. త్వరలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఏర్పాటు కావాలనీ. తమ రాష్ట్రం ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలనీ తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం తమపట్ల వివక్ష చూపుతున్నదనీ. తూర్పు పాకిస్తాన్ ప్రజల అవసరాలు తీర్చడం విషయంలో అశ్రద్ధ నిర్లక్ష్యం చూపుతున్నదనీ అందువల్ల తమ రాష్ట్రానికి పరిపాలనా స్వాతంత్ర్యం కావాలని రాష్ట్ర శాసన సభా సభ్యులు అనేకమంది బహిరంగంగా ప్రకటించారు. తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీలో స్వతంత్ర వర్గ నాయకుడు శ్రీ అసదుజ్జమన్ ఖాన్ తూర్పు పాకిస్తాన్ లో ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా చూరగొన్న ప్రభుత్వం ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ. అటువంటి ప్రభుత్వం అవినీతిని పూర్తిగా నిర్మూలించి. సమర్థవంతంగా పరిపాలన కొనసాగించ వలసి ఉంటుందనీ ఉద్ఘాటించారు.

జంటనగరాలలో అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ల నియామకం

హైదరాబాద్ డిసెంబర్ 24

రేషనింగ్ డైరెక్టరు శ్రీ బి.కుర్మపి నిన్న గాంధీభవనంలో ఎన్యూమరేటర్లు చెకింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. వివిధ ప్రాంతాలలో జోనల్ ఆఫీసులు, సర్కిల్ ఆఫీసులు ఏర్పాటు చేసారు.

దిగువ వ్యక్తులను ఆయా సర్కిళ్లకు అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్లుగా నియమించారు.

బోన్:- 1 (మలక్‌పేట) 1 నియాజుద్దీన్, మలక్‌పేట 2 భూబాయెయిను బిన్ట్, బారుష్ఖా. కాజిమ్‌నమాజి, హిమాయత్‌నగర్, ఉస్మాన్ విస్ అహమద్. గుల్జార్ హౌజ్.

బోన్:-2 (సైదరాబాద్) 3 పి. మురళీధరరావు విజయనగర్ కాలనీ. 3 సుందరశర్మ ఉర్దూహాల్ వద్ద; గులామ్ అహమద్ ఖాన్, బోయిగూడా; 8 హారిసన్ హుసేన్, ఆసిఫ్‌నగర్ 9 భాస్కరరావు కంటోన్మెంటు ఆఫీసు; 10 సుల్తాన్ అబ్దుల్ హుసేన్, సికింద్రాబాద్, 11 వి. రంగారావు, సికింద్రాబాద్ గాంధీ అన్నపూర్ణ; 12 మహమ్మద్ ఉమ్మర్ లాలాగూడా ఎన్యూమరేటర్లుగా నియమితులైన వారు సర్కిల్ ఆఫీసులవద్ద ఈనెల 24 25 తేదీలలో ఉదయం 10 నుండి 6 వరకు పోలరుగా వుంటారు.

రక్షణనిధికి డాక్టర్ లింగం విరాళం

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాద్, డిసెంబర్ 23

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ శాఖ కోశాధికారి డాక్టర్ లింగం జాతీయ రక్షణనిధికి 500 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

ఎల్లారెడ్డిపేటలో శ్రీరామ క్రతువు

సిరిసిల్ల, డిసెంబర్ 24

సిరిసిల్ల తాలూకా ఎల్లారెడ్డిపేటలో భక్తి సంఘ ఆధ్వర్యములో దేవదేవ శ్రీరామ క్రతు నిర్వహణ స్థూప నిర్మాణ మహోత్సవము. శ్రీత్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ స్వాములవారి మహోపన్యాస కార్యక్రమము, ఇతర పండితులు గీతోపన్యాసాలు, హరికథ పురాణకాలక్షేపములు రామకోటి పఠన-కార్యక్రమాలు జరుగును. శ్రీసరస్వతి గోవిందరాజులు నిర్వాహకులుగా శ్రీఅచ్చి నరసింహాచారి ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా కార్యక్రమ ఏర్పాట్లు సాగుచున్నవి

వేములవాడ సమీపములోగల చక్కపల్లి గ్రామములో శ్రీనివాస మందిర ప్రారంభోత్సవము కొత్త పల్లి శ్రీ శాంతాన దస్వాముల వారు చేసిరి. శ్రీ భగవంతరావు అధ్యక్షుడుగా ఒక కమిటీ ఏర్పడినది శ్రీ టి. శశినాథ నిర్వాహకుడుగా కార్యక్రమం సాగుచున్నది.

కలాసీ హత్యకేసులో నిందితునికి బెయిలు నిరాకరణ

సికిందరాబాద్, డిసెంబర్ 24

సికిందరాబాద్ పార్సెల్ ఆఫీసులోని కృష్ణ అనే కలాసీ హత్యకేసు సందర్భంగా అరెస్టయిన షేఖ్ బుర్హాన్ అనే ఉద్యోగిని వాని విడుదలకై నిందితుని తరపు అడ్వొకేటు శ్రీ అబుల్ ఖైర్ సిద్దీఖి సమర్పించిన బెయిలు పిటిషన్ ను అయిదవ నగర మెజిస్ట్రేట్ శ్రీ సత్యకుమార్ త్రోసిపుచ్చారు.

నరసాపూర్ రక్షణ కమిటీ సమావేశం

నరసాపూర్ డిసెంబర్ 24

నరసాపూర్ పంచాయతీ సమితి రక్షణ కమిటీ సమావేశం శ్రీ జి.వీరయ్య అధ్యక్షతన జరిగినది. ఎస్. ఇ. ఓ శ్రీ వెంకటేశ్వర ప్రస్తుత దేశపరిస్థితిగురించి ప్రసంగించారు.

గ్రామరక్షణ. వ్యవసాయం, ప్రచారం, సైనిక భద్రత, జీవన కుటుంబ సంక్షేమ వ్యవహారాలు చూడటానికి వేర్వేరుగా 6 ఉపసంఘాలను ఏర్పాటు చేసారు.

'నాలుగవ ప్రణాళికకు 2500కోట్ల మారక ద్రవ్యం అవసరం'

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

ప్రస్తుతం కనిపిస్తున్న అవకాశాలు ఎలా ఉన్నప్పటికీ నాలుగవ ప్రణాళికకు 2500 కోట్ల రూపాయల మేరకు విదేశ మారకద్రవ్యం అవసరం కాగలదని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయ పడుతున్నది.

ఉత్పత్తి రంగంలో ఇప్పుడున్న తరుగులు పూడాలంటే ఈ మాత్రం విదేశ మారక ద్రవ్యం అవసరమని కమిషన్ భావిస్తున్నది.

ప్రాజెక్టులకు సంబంధంలేకుండా కొంత మొత్తం విదేశమారకద్రవ్యం అవసరం కాగలదనీ. ఇది ప్రత్యేకంగా ఉండటం వల్ల దిగుమతులతో ఉత్పత్తుల స్థాయి కాపాడటానికి అవకాశం కలుగుతుందని కమిషన్ అభిప్రాయపడినది.

స్పెషల్, అలాయ్ స్టీల్ దిగుమతులు ఇతర ముడిపదార్థాలు కొన్నింటి దిగుమతులు ముఖ్యమైన ప్రాజెక్టులకు అవసరమని కమిషన్ భావించినది.

మొత్తంమీద మన నాలుగవప్రణాళికకు 4000కోట్ల రూపాయల మేరకువిదేశాల నుండి సహాయం అవసరమని కమిషన్ అంచనా. ఇందులో 1500 కోట్ల రూపాయలు పూర్వపు బాకీలు తీర్చడానికే అవసరమౌతుంది. కమ్యూనిస్టు దేశాలకు సంబంధించినంతమట్టుకు కొన్నాళ్లవేకియా రష్యా దేశాలలో చర్చలు ఇదివరకే ప్రారంభమైనవి, ఐతే పశ్చిమ దేశాల విషయంలో పరిస్థితి ఇదమిత్థంగా తెలియలేదు.

మట్టుపల్లి లో గ్రామసహాయక శిక్షణ శిబిరం

మట్టుపల్లి, డిసెంబర్ 23

సిద్దిపేట పంచాయతీ సమితి ప్రాంతంలోని మట్టుపల్లి గ్రామంలో ఈ నెల 16 నుండి మూడు రోజులపాటు గ్రామసహాయక శిక్షణశిబిరం నిర్వహించారు. సిద్దిపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. సిద్దారెడ్డి శిక్షణ శిబిరాన్ని ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ మాసన్న, శిక్షకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని వివరించారు. కొండపాక సర్పంచ్ శ్రీ డి. నరసింహారెడ్డి ఈ సందర్భంలో ఉపన్యశించారు.

వ్యవసాయం, పశుసంపదాభివృద్ధి, సహకారం సాంఘిక విద్య, మొదలైన వివయాలలో 64 మందికి శిక్షణను ఇచ్చారు. సాంఘిక విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. పతల్ పంచనసమర్పణ చేశారు.

రాష్ట్రంలో మత్స్య పరిశ్రమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

హైదరాబాద్ డిసెంబర్ 24

[పి. టి. ఐ]

మత్స్య పరిశ్రమకు గాను 50 లక్షల రూపాయల పెట్టుబడితో త్వరలో ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పనున్నట్టు మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ జి.వి ఎస్. మణి నేడు ఇక్కడ ప్రకటించారు.

వాణిజ్య సంబంధమైన పద్ధతులను అమలు జరపడానికి ఈ కార్పొరేషన్ కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

కేంద్ర మత్స్య పరిశ్రమల కార్పొరేషన్ వారు రాష్ట్ర కార్పొరేషన్‌లో కొన్ని వాటాలు కొంటారని ఆయన వెల్లడించారు.

కొల్లేరు సరస్సులో మత్స్య పరిశ్రమాభివృద్ధికిగాను త్వరలో ప్రత్యేక పథకాన్ని అమలు జరపనున్నట్టు డైరెక్టర్ ప్రకటించారు.

యాదగిరిలో సంగీత సాహిత్య సమ్మేళనం

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్ డిసెంబర్ 24

వాడపల్లిలోని రాంప్రసాద్ ధర్మశాలలో ఈ నెల 21 న జరిగిన శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం ఉపసంఘసమావేశానికి దేవస్థానం నిర్వాహక సంఘ సభ్యుడు శ్రీ కె. పురుషోత్తమ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి శ్రీయుతులు భాస్కర భట్ల సీతారామయ్యశాస్త్రి (దర్శకర్త) టి. లక్ష్మారెడ్డి, లాలరత్నం, పోరిశాగ భూషణం, జంధ్యాలసుబ్రహ్మణ్యశాస్త్రి, టి. వై. నరసింహాచార్యులు, చల్లా వెంకటేశ్వర్లు (దేవస్థానం ప్రధాన నిర్వహణాధికారి శ్రీ వై. బసయ్య (ప్రతినిధి) శ్రీ కె. శేషాచార్యులు హాజరైనారు. శ్రీ శేషాచార్యులు సమావేశం ఉద్దేశాలను సమావేశ సభ్యులకు వివరించారు.

1966 ఫిబ్రవరి 26 నుండి ప్రారంభమయ్యే శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంలో అదే నెల 27 వ తేదీ నుండి ధార్మిక, సాహిత్య, సంగీత, సమ్మేళనం జరపడానికి సమావేశం నిశ్చయించింది. సభలలో పాల్గొను పండితులను గాయకులను ఎంపికచేయడానికి నిర్దేశించిన ఉపసంఘ సభ్యులు శ్రీయుతులు యం. సీతారామానుజాచార్యులు. గోవర్ధనం నృసింహాచార్యులు, బాబురావు ఈమే సమావేశానికి హాజరుకాని కారణాన వచ్చే నెల 6 వ తేదీన తిరిగి సమావేశం జరపడానికి దేవస్థానం ఉపసంఘ సభ్యులు నిశ్చయించారు.

విజయవాడ పౌర రక్షణ దళం విన్యాసాలు

ఉప రాష్ట్రపతి డాకర్ జాకీర్ హుసేన్ సందర్శన

విజయవాడ, డిసెంబర్ 24 (పిటిఐ)

విజయవాడ పట్టణ పౌరరక్షణ సంఘంలో శిక్షణ పొందుతున్నవారు ప్రదర్శించిన అగ్ని నిర్వాపకం, ప్రథమ చికిత్స, పౌరరక్షణ వ్యవహారాలకు సంబంధించిన విన్యాసాలను ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్ నిన్న సాయంకాలం ఇక్కడ చూశారు.

ఇందులో ప్రముఖంగా ప్రదర్శించిన అంశం 'శత్రువు' 'వైమానిక దాడి చేయడం' విమానదాడి జరుగుతున్న సూచన అందిన కొన్ని సెకండ్లలోనే పౌరరక్షణదళాలు సన్నద్ధమై 'శత్రు' విమానాన్ని పడగొట్టాయి ఆవిమానం కొన్ని బాంబులు వేయడంవల్ల ఇద్దరు మరణించారు. రేగుతున్న మంటలను ఆర్పడానికి రెండు అగ్నినిర్వాపక దళాలుకూడా రంగంలో ఉన్నాయి. 'శత్రు' విమానాన్ని కూలగొట్టి తరువాత ప్రమాదం తొలగిపోయినట్టు సైరన్ ఇచ్చారు.

ఇటీవలి భారతపాకిస్తాన్ యుద్ధంలో మరణించిన ఇద్దరు కృష్ణాజిల్లా జవానుల భార్యలకు రెండుకుట్టుమిషన్లను ఉపరాష్ట్రపతి బహుకరించారు. ఈ మిషన్లను పట్టణ మహిళామండలికి బహుకరించారు.

కరీంనగర్‌లో కెప్టెన్ రఘునందన్ రోడ్

నామకరణానికి మునిసిపాలిటీ నిర్ణయం

కరీంనగర్, డిసెంబర్ 24

కరీంనగర్ సిటీ మునిసిపల్ కమిటీ సర్వసభ్యసమావేశం ఇటీవల భారతపాక్ యుద్ధంలో మరణించిన ఈ జిల్లావాసి కెప్టెన్-రఘునందన్ పేర ఒక రోడ్డు నామకరణం చేయాలనివీరగ్రీవంగా తీర్మానించారు. పట్టణ భాగం మధ్యనున్న, పి. డబ్ల్యు-టూ వెలర్ బంగ్లా-నుండి నూతన సెషన్ కోర్టు-మిషన్ అస్పత్రి- కాలేజి ముందుమండి-జగిత్యాల్ పోవుమార్గమునకు రఘునందన్ పేరుపెట్టటానికి నిర్ణయించారు. దీని ప్రారంభోత్సవమునకు కేంద్ర రక్షణ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను కర్నల్ డి. ఎస్. రాజును ఆహ్వానించాలని కూడా తీర్మానించారు. అనవరిలో ఈ కార్యక్రమం జరుపడానికి మరుకుగా ఏర్పాట్లు సాగుచున్నవి.

టివియస్ రిట్రేడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రేడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*

మొట్ట మొదటి క్రొత్తటైరు-	36,987 మైళ్ళు
తొలిసారి టివియస్ రిట్రేడ్-	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రేడ్	15,321 మైళ్ళు, అంటా 10,000 మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రేడ్ మీదున్నది. మరొకసారి కూడా రిట్రేడ్ చేయవచ్చు. టివియస్ రిట్రేడింగ్‌లో ఇటువంటి లక్షణాలు మన్నిక సామాన్యం. శాస్త్రీయంగా, క్రమంగా, జాగరూకతతో రిట్రేడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది:

1. డైరెక్టు శుద్ధరబరు, గాలి పింకుడు, మెకుడు, కాట్టు మెడలంగు కాస్త పదార్థాలను కొంగింది, లోపలి దెబ్బతిన్న భాగాలను జాగ్రత్తగా రిపేరుచేసి. మేలిరకం రిట్రేడింగ్‌కి సిద్ధం చేస్తాము. 2 అవసరమైనచోట కొత్త స్టైలను చేర్చి కేసింగులను దృఢపరుస్తాము 3 రిట్రేడింగుకు ఉపయోగించే మిక్స్‌డ్ రబ్బరి కాపెల్‌బాక్ రబ్బరులోని తిగుడును కాపాడడానికి, ఎయిర్ కండిషన

గ్రామీణులతో సన్నిహిత సంబంధాలు

ప్రైమరీ హెల్త్ సెంటర్ల డాక్టర్లకు సలహా

(ఆంధ్రభూమి విలేకరి)
కడప, డిసెంబర్ 23

ఇక్కడ జిల్లా పరిషత్తు మీటింగు హాలులో రెండు రోజులపాటు జరిగిన కడప జిల్లా పబ్లిక్ హెల్త్ సెమినార్‌కు కడప జిల్లా పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ డి. ఎన్. రెడ్డి ఈ నెల 17న ప్రారంభోత్సవంచేస్తూ "వైద్య వృత్తి ప్రాముఖ్యాన్ని ప్రస్తావించారు. దేశంలో ప్రజారోగ్య పరిస్థితులను మెరుగుపరచడానికి ఇంకా ఎంతో కృషి జరుగవలసి వున్నదని ఈ కృషికొరకు కేటాయించిన నిధులు సరిపోవని ఆయనఅన్నారు.

ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలు, పథకాలతో పాటు ఇతర సమస్యలు ముడివడి వున్నాయన్నారు. ప్రజారోగ్యం, వైద్యశాఖల అధికారులు నిత్యంది ఎదుర్కొంటున్న సమస్యలను డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు. వీటిని పరిష్కరించడానికై ప్రభుత్వం కృషి చేయగలదని ఆశిస్తున్నామన్నారు.

కడపజిల్లా వైద్యాధికారి డాక్టర్ టి. ఆంజనేయులు సెమినార్ ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ గ్రామాలలో ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లక్ష్యాలు ఆశయాలను ప్రస్తావించి ఈసంస్థలద్వారా జరుగుతున్న కృషిపట్ల సంతృప్తినిప్రకటించారు. గ్రామీణులలో వ్యాధులు వ్యాపించకుండా వాటిని నిరోధించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పబ్లిక్ హెల్త్ యూనిట్లుగా పనిచేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణాధ్యోగి వృత్తిరీత్యా తాను మొదట ఆరోగ్యశాఖాధికారినని తర్వాతనే వైద్యాధికారినని భావించుకొంటూ ప్రజలతో సన్నిహిత సంబంధాలను యింకాధికంగా పెంచుకొనడానికై తరచూ ప్రయత్నించాలని డాక్టర్ ఆంజనేయులు ఉద్బోధించారు. మూడురోజులపాటు జరిగిన ఈ సెమినార్‌లో చిత్తూరుజిల్లా వైద్యాధికారి డాక్టర్ వకర బ్రహ్మారెడ్డి అనంతపురం డి. పి. జి. హెల్త్ఆఫీసర్ డాక్టర్ గంగిరెడ్డి సిద్ధవటం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రమణారెడ్డి ఎన్. ఎస్. ఇ. యూనిట్ ఆఫీసర్ శ్రీ లక్ష్మణరావు, కడప కలెక్టర్ శ్రీ ఆర్. ఆర్. శాస్త్రి ప్రసంగించారు. పబ్లిక్ హెల్త్ మెడికల్ శాఖలకు చెందిన సుమారు వంద మంది ప్రతినిధులు సెమినార్‌కు హాజరైనారు. అంతకు ముందు కడప జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి. వి. రావులు సెమినార్ ప్రతినిధులకు స్వాగతం చెప్పి నివేదికను చదివారు తర్వాత ఆయన వందన సమర్పణచేసారు

జవాన్‌ల సంక్షేమానికి కనకదుర్గ కళా సమితి విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, డిసెంబర్ 23

కనకదుర్గ కళాసమితి యాజమాన్యాన జవేరి సిస్టర్స్ (బొంబాయి) మొన్నపాయంత్రం ఇక్కడ విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో మణిపురి నాట్యం ప్రదర్శించారు.

విజయవాడ డివిజన్ సూపరింటెండెంటు శ్రీ పి. ఆర్. చోప్రా అధ్యక్షత వహించారు. సటిమణుల నాట్య కౌశలాన్ని, కార్యకర్తల లక్ష్యాన్ని శ్రీ చోప్రా ప్రశంసించారు.

కళా సమితి తరపున శ్రీ సి. చక్రవర్తి సభ్యులకు, అతిథులకు స్వాగతం చెప్పారు.

జవాన్‌ల కుటుంబ సంక్షేమ నిధికి కళాసమితి 600 రూపాయలు విరాళంగా సమర్పించింది.

నరసిపట్నంలో 70 గ్రాముల బంగారం

చింతపల్లి బ్లాకులో 8 మంది 70.5 గ్రాముల బంగారాన్ని గోల్డ్ బాండ్లలో మదుపు పెట్టారు. బంగారాన్ని నరసిపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో డిపాజిట్ చేసారు.

రేషనింగ్ ప్రారంభానికి ముందు చర్యలు

నగర జనసంఘ అధ్యక్షుని సూచన

హైదరాబాద్ డిసెంబర్ 23 (ఎ. ఎస్. ఎస్)

అవసరమైన సర్దుబాట్లన్నీ పూర్తి చేయకుండానే నగరంలో రేషనింగ్ ప్రవేశపెట్టకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ భారతీయ జనసంఘం నగర కమిటి అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నేడొక ప్రకటన చేశారు.

కడపజిల్లాలోను ఒక ప్రకృతి చికిత్సా కేంద్రం ఆవశ్యకత

సంధ్యాల సభలో ప్రభాకర్ జీ విజ్ఞప్తి

సంధ్యాల, డిసెంబర్ 23

స్థానిక ప్రభాకర్ ప్రకృతి చికిత్సాలయంలో ఇటీవల జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ జీ ప్రసంగిస్తూ దేశంలో అంటువ్యాధుల నివారణకు, ప్రజారోగ్య పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా పెద్ద మొత్తాలను వెచ్చిస్తున్నప్పటికి ఇంతవరకు ఆశించిన ఫలితాలు పూర్తిగా అందిరావడం లేదన్నారు. ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రకృతి చికిత్సా విధానం ఎంతగానో ఉపయోగపడగలదన్న విశ్వాసంతో పూజ్యబాపూజీ దీనికి అనుసరించి అభిమానించడమేకాక తన నిర్మాణ కార్యక్రమంలో దీనికి ఒక ప్రత్యేక స్థానం కల్పించినట్లు ఆయన తెలిపారు. దేశంలో ఈ వైద్య విధానవ్యాప్తికి గాంధీస్మారక నిధి సంస్థ ప్రకృతి వైద్య సంఘం పేరిట ఒక సంస్థను నెలకొల్పిందన్నారు. ప్రకృతి వైద్య సంఘం చేస్తున్న కృషిని శ్రీ ప్రభాకర్ జీ వివరించారు ప్రకృతి వైద్యప్రచారానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగానోద్బడడంద్వారా సహాయ సహకారాలను అందచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక ప్రకృతి చికిత్సాలయం వుండవలసిన అవసరం ఎంతైనా వున్నదన్న అభిప్రాయాన్ని ప్రభాకర్ జీ వ్యక్తం చేసారు.

గాంధీ స్మారకనిధినుండి కేంద్ర ప్రభుత్వం నుండి ఇక్కడి ప్రకృతి చికిత్సాలయానికి ఆర్థిక సహాయం అందేటట్టు చూడగలనని ప్రభాకర్ జీ వాగ్దానం చేసారు. ప్రతిఒక్కరు ప్రకృతి జీవనాన్ని గడపాలనీ, రుగ్మత ప్రవేశించినపుడు ప్రకృతి చికిత్సద్వారా దానిని నివారించుకొనడానికై ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. కడకు ప్రకృతి చికిత్సాలయం ట్రస్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఆత్మకూరు నాగభూషణంశెట్టి అధ్యక్షత వహించారు. చికిత్సాలయం వైద్యుడు డాక్టర్ వి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.F.E. Editor: Gora Shastry.

పరంగల్ కాలేజీలో విశ్వేశ్వరయ్య చిత్రపటావిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)
వరంగల్, డిసెంబర్ 23

రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ఇక్కడి రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీలో స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ చిత్రపటాన్ని ప్రముఖ ఆంధ్ర చిత్రకారుడు శ్రీ కొత్తా రామమోహన్ శాస్త్రి తయారు చేసారు. చిత్రపటం ఆవిష్కరణ సందర్భంలో జరిగిన సభకు కాలేజి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్రమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ప్రసంగిస్తూ శ్రీ విశ్వేశ్వరయ్య ఇంజనీరుగా దేశానికి ఎనలేని సేవచేసారన్నారు. దేశ పునర్నిర్మాణానికై జరిగే కృషిలో పాల్గొను ఇంజినీర్లు ఇంజినీరింగు విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొనవలసిన అవసరమెంతైనా వున్నదన్నారు. గీతాప్రచారక సమితి ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ఉపన్యసిస్తూ ప్రజలలో నైతిక సాంస్కృతిక ప్రమాణాలను పెంచడానికి మత విషయిక చర్చలు తోడ్పడగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. దేశాభ్యున్నతి సాధించడానికి భారతీయ సంస్కృతిని మెరుగుపరచవలసిన అవసరమెంతైనా వున్నదన్నారాయన.

బ్రిటన్‌లో కార్మిక సంబంధాలపై భారతీయుల పరిశీలన

లండన్, డిసెంబర్ 23

భారతీయ కార్మిక నాయకులు నలుగురు బ్రిటన్‌లో పర్యటించి కార్మిక సంబంధాలను పరిశీలిస్తున్నారు. లండనులో చేర్డ్స్ యూనియన్ కాంగ్రెస్ నిర్వహించిన యజమాని-పనివారి సంబంధాల శిక్షణలో యీ నలుగురు భారతీయులూ పాల్గొన్నారు. శిక్షణ 13 వారాలు జరిగినది. శిక్షణలో పాల్గొన్న భారతీయ కార్మిక నాయకులు బొంబాయి మజదూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శశికాంత్ కార్మిక భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బెంగాలుశాఖ కార్యాలయ కార్యదర్శి శ్రీ తపన్‌గుప్తా, ఇండోర్, చెక్‌స్టైల్ లేబర్ ఆఫీసు యూనిక్ కార్యదర్శి శ్రీ జగదీశ్‌చంద్ర వ్యాస్, ఢిల్లీ హిందుస్థాన్ జన్‌సెక్టైల్స్ ఎంప్లాయీస్ యూనియన్ సలహాదారు శ్రీ జస్వంత్‌రాయ్ నరాంగ్.

పశ్చిమ గోదావరి జిల్లాలో కరువు నివారణకు ఏర్పాట్లు

ఏలూరు, డిసెంబర్ 23 ఎ.ఎస్.ఎస్

పశ్చిమగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు చెందిన అందరు బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్లు, సమితుల అధ్యక్షులు, జిల్లాస్థాయి అధికారులు ఇటీవల ఇక్కడి జిల్లాపరిషత్తు హాలులో సమావేశమైనారు. జిల్లాలోనిఅనావృష్టి పరిస్థితులను, వాటిని తట్టుకోవడానికి తీసుకొనవలసిన చర్యల విషయమై చర్చించారు.

జిల్లాకలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం అధ్యక్షత వహించారు. రాష్ట్రస్థాయిలో ఈవిషయం పరిశీలించడానికి గత నవంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన సమావేశం చేసిన నిర్ణయాలను ఆయన వివరించారు.

ప్రభుత్వంవారు వివిధ పద్దులకింద జిల్లాకు ఆదివరకే కేటాయించిన మొత్తాలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అవసరమైతే మరికొన్ని నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరాలనుకున్నారు. భూమిశిస్తు రెమిషన్ ఇవ్వాలనీ, తక్కావీ ఋణాల వసూళ్ళను వాయిదా వేయాలనీ కూడా ప్రభుత్వాన్ని కోరడానికి నిశ్చయించారు.

ఈప్రాంతాలలో కంటోర్లు ధరలకు విత్తనం అమ్మే దుకాణాలు నెలకొల్పడానికి ఏర్పాట్లు చేస్తారు.

ఈప్రాంతంలో పొగాకు పంటకై ఇప్పుడున్న ఎరువుల లోటు పరోవంతు అనగా వేయిటన్నులు సరఫరా చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణరాజుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో సంస్కృత విశ్వ విద్యాలయ స్థాపనావకాశం

జైపూర్, డిసెంబర్ 23 యు.ఎన్.ఐ

రాజస్థాన్‌లో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పేఅవకాశాలను పరిశీలించడానికిగాను ఒక కమిటీని నియమించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.

నగరంలో నేడు

బర్కత్‌పురా తుల్జా భవనంలోని శ్రీ స్వామి శివానంద లైబ్రరిలో సాయంత్రం 6-30 గంటలకు జరిగే సభలో శ్రీ వల్లూరి వెంకటేశ్వర్లు "వేదాన్త పంచదశి" అన్న అంశంపై ప్రసంగిస్తారు.

* * *

సికిందరాబాదు ఆవులమందలోని శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 8-30 లకు శ్రీ ఉప్పుటూరి గణపతిశాస్త్రి అధ్యక్షతన వేదస్వస్తి కార్యక్రమం ప్రారంభమై 20 రోజులపాటు జరుగుతుంది.

శ్రీ యుతులు విద్యావాచస్పతి విశ్వవాధి ఘనాపాఠీ, (పర్యవేక్షకులు) శ్రీపాద శ్రీరామసృసింహ ఘనాపాఠీ శ్రీ పాద కృష్ణమూర్తి ఘనాపాఠీ ఈమని రామకృష్ణ ఘనాపాఠీ గుళ్లపల్లి ఆంజనేయ ఘనాపాఠీ ఈకార్యక్రమంలో పాల్గొంటారు.

ఢిల్లీ ప్రజలకు తెల్ల పులి రాణి క్రిస్మస్ కానుక

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (యు.ఎన్.ఐ)

ఢిల్లీ జంతు ప్రదర్శనశాలలోని ఏకైక తెల్లపులి రాణి నేడు ప్రదర్శనశాలకు వచ్చిన ప్రేక్షకులకు మూడు తెల్లపులి పిల్లల కానుకను ఇచ్చినది.

"తల్లి పిల్లలు" కులాసాగాఉన్నారని అధికారులు చెప్పారు.

ఇది రాణికి మూడవ ఈత. ఇదివరకటివలె కాక ఈ పిల్లలను రాణి స్వయంగా పాకుతున్నది. అందుచేత రాణికి పూర్తి విశ్రాంతి నివ్వడానికిగాను పిల్లలు మొగవా ఆడవా అని చూడటం అధికారులు మానివేశారు.

రాణిని జంతు ప్రదర్శనశాలలో ఒక "ప్రత్యేక ప్రసూతివార్డులో" ఉంచారు. ఈ వార్డు పూర్తిగా చీకటిచేసి విద్యుచ్ఛక్తితో వేడిగా ఉంచుతున్నారు.

1964 మేలో రాజా రాణి సంయోగంవల్ల కృష్ణ, రుక్కు అనే రెండు పిల్లలు పుట్టాయి. రుక్కు నాలుగు నెలల తర్వాత చనిపోయినది. కృష్ణను జూ అధికారులు పాలుపోసి సాకారు. ఇప్పుడు అది టిప్పూ అనే పేరుతో ప్రచారణ పొందినది

1965 ఆగస్టులో రాణి రెండవ సారి ఒక మగపిల్లను ఒక ఆడపిల్లను కన్నది. అప్పుడు కూడా పిల్లల గురించి తల్లి అసలుపట్టించుకోనందున అని రెండు మరణించినవి.

ఇప్పుడు పుట్టిన పిల్లల తెల్లరంగు శాశ్వతంగా ఉండకపోవచ్చునని భావిస్తున్నారు.

రాష్ట్ర ప్రజాసేవాసమితి ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 24

ఆంధ్రప్రదేశ్ ప్రజాసేవా సమితి నూతనకార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు డి. అమృతరెడ్డి, కె. రామచందర్. ప్రధానకార్యదర్శి శ్రీ సర్దార్ సుందర్ సింగ్ నవరంగ్. సంయుక్తకార్యదర్శులు డాక్టర్ కవిదిల్జాగ్, శ్రీ వీరప్ప. కోశాధికారి శ్రీమతి లక్ష్మీదేవి.

ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో విభేదాలపరిష్కారంసాధ్యమే

శాంతినికేతన్ స్నాతకోత్సవ సభలో ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

శాంతినికేతన్, డిసెంబరు 24 పిటిఐ

ఉత్తర దిశనుండి మనదేశానికిగల ప్రమాదాన్ని గమనిస్తూనే ఉన్నామని, మళ్ళీ దాడి గనుక జరిగితే ధైర్యస్థయిర్యాలతో ప్రతిఘటించగలమని ప్రధాని శ్రీలాల్ బహాదుర్ శాస్త్రి నేడిక్కడ విశ్వభారతిస్నాతకోత్సవంలో అధ్యక్షోపన్యాసంచేస్తూ అన్నారు.

కొంత అస్థిమితంగానే ఉన్నప్పటికి పర్వడిన ఆకొద్ది మాత్రపు శాంతి కూడా ఉత్తర దిశలో ఉన్న శక్తివంతమైన పొరుగు రాజ్యం పాగిస్తున్న కవ్వింపు చర్యలవల్ల సుస్థిరం కాలేకపోతున్నదని ఆయన అన్నారు.

మన ప్రాంతంలోనికి చొచ్చుకొని రావడం, అదేపనిగా మన పరిహద్దు రక్షణ దళాలను కవ్వించడం, మనసైనికులను కాల్చివేయడం మొదలైన చర్యలు నిత్యకృత్యాలైపోయినాయి.

ప్రపంచం మనగలుగాలంటే మనిషికి మనిషికీ మధ్యమర్మ ణపోవాలి. పొరుగువారితో శాంతియుతంగా, సుహృద్భావంతో జీవించడం అలవరచుకోవాలి. మనుష్యులమధ్య దేశాలమధ్య కొన్ని అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. కాని వివాదాలను పరస్పర చర్చలు, సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవడం ఎందుకు అసంభవం కావాలో బోధపడదు-అని ప్రధాని అన్నారు.

ప్రపంచరాజ్యాలన్నింటిలోముఖ్యంగా పొరుగు రాజ్యాలతో స్నేహ సంబంధాలు కలిగి ఉండడానికే ఎప్పుడూ ప్రయత్నిస్తూవచ్చాం. అనేక దేశాలతో మనకు స్నేహ సంబంధాలున్నాయని తెలుపడానికే నేను సంతోషిస్తున్నాను అని ప్రధాని అన్నారు.

శ్రీ శాస్త్రి తన ఇటీవల బర్మా పర్యటనను గురించి ప్రస్తావిస్తూ జనరల్ నెవిన్‌తోను, ఇతర బర్మా నాయకులతోను జరిపిన చర్చలు అత్యంత ప్రయోజనకరమైనవని తెలుపగలుగుచున్నందుకు సంతోషంగా ఉన్నారు.

కొద్ది రోజులలో కాస్ట్యుంటో వెడుతున్నాను. చర్చలు పాకిస్థాన్‌తో సంబంధాలు మెరుగుపడటానికి దోహదంచేయగలవని ఆశిస్తున్నాను అని ప్రధాని అన్నారు.

సమ్మెలూ, ఆందోళనలకుపూనుకోకుండా శాంతియుత వాతావరణంలో విద్యార్జన కొనసాగించాలని ఈ విషయంలో దేశంలోని ఇతర విద్యాసంస్థలలోని విద్యార్థులకు మార్గదర్శకులుగా నూపొందాలని, ప్రధానిశాస్త్రి, శాంతినికేతన్ విద్యార్థులనుద్బోధించారు.

విశ్వ రాజకీయాలలో పాల్గొనడం విద్యార్థులకు క్షేమకరంకాదని ఆయన హితవు చెప్పారు.

శాంతినికేతన్‌లో బోధనా పద్ధతిని ప్రశంసిస్తూ, ఇక్కడ అధ్యాపకులు విద్యార్థులమధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇతర విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల సంఖ్య అధికం కాబట్టి ఈ సాన్నిహిత్యం సాధ్యంకావడంలేదని, శ్రీ శాస్త్రి అన్నారు.

ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి విశ్వభారతి చాన్సెలర్ హోదాలో స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. జమ్మూ, కాశ్మీర్ గవర్నర్ డాక్టర్ కరణ్ సింగ్ స్నాతకోపన్యాసం చేసారు.

280 మంది విద్యార్థులకు పట్టాల బహూకరణ జరిగింది. రవీంద్రనాథ ఠాగూరు జీవిత చరిత్ర వ్రాసిన శ్రీ ప్రభాతకుమార్ ముఖర్జీ ఇంకా మరి ఇద్దరికి దేశికోత్తమ (డాక్టర్ ఆఫ్ లిటరేచర్) గౌరవ డిగ్రీ ఇచ్చారు.

హనోయ్ సమీపంలోని విద్యుత్ కేంద్రధ్వంసం

వైగాన్, డిసెంబర్ 23 (రాయిటర్)

హనోయ్ సమీపంలోని ఒక విద్యుత్ కేంద్రంపై అమెరికా విమానాలు మరోసారి దాడిజరిపి పూర్తిగా ధ్వంసం చేసాయి.

అమెరికా, రష్యాలపై చౌఎన్-లై విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (యు.ఎన్.ఐ)

భారత-చైనా దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడకుండా అమెరికా రష్యా దేశాలు అడ్డు తగులుతున్నాయని చైనా ప్రధాని చౌ ఎన్-లై విమర్శించారు.

ఇటీవల పెకింగ్ సందర్శించిన ఫ్రాన్స్ అధ్యక్షులు డిగాల్ ప్రత్యేక ప్రతినిధి కాలెత్‌తో చౌ ఎన్-లై ఈ విధంగా అన్నట్టు తెలుస్తున్నది.

జీన్ బావెల్ పెకింగ్ నుండి పారిస్ వెళ్ళేటప్పుడు దారిలో ఢిల్లీలో ఆగినప్పుడు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝాను కలుసుకున్నారు. చైనా ప్రధానితో అయిన జరిపిన చర్చల సారాంశాన్ని కొత్తవర్తల ద్వారా తెలియపర్చారు.

శ్రీనగర్‌లో కర్ఫ్యూ పూర్తిగా తొలగింపు

శ్రీనగర్, డిసెంబర్ 23 (పిటిఐ)

శ్రీనగర్‌లో పూర్తిగా కర్ఫ్యూ తొలగించడానికి జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులను జారీ చేశారు.

మిషతి జిల్లాలోను ఒక ప్రకృతి చికిత్సా కేంద్రం ఆవశ్యకత

సంధ్యాల సభలో ప్రభాకర్ జీ విజ్ఞప్తి

సంధ్యాల, డిసెంబర్ 23

స్థానిక ప్రభాకర్ ప్రకృతి చికిత్సాలయంలో ఇటీవల జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ జీ ప్రసంగిస్తూ దేశంలో అంటువ్యాధుల నివారణకు, ప్రజారోగ్య పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా పెద్ద మొత్తాలను వెచ్చిస్తున్నప్పటికి ఇంతవరకు ఆశించిన ఫలితాలు పూర్తిగా అందిరావడం లేదన్నారు. ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రకృతి చికిత్సా విధానం ఎంతగానో ఉపయోగపడగలదన్న విశ్వాసంతో పూజ్యబాపూజీ దీనిని అనుసరించి అభిమానించడమేకాక తన నిర్మాణ కార్యక్రమంలో దీనికి ఒక ప్రత్యేక స్థానం కల్పించినట్లు ఆయన తెలిపారు. దేశంలో ఈ వైద్య విధానవ్యాప్తికి గాంధీస్మారక నిధి సంస్థ ప్రకృతి వైద్య సంఘం పేరిట ఒక సంస్థను నెలకొల్పిందన్నారు. ప్రకృతి వైద్య సంఘం చేస్తున్న కృషిని శ్రీ ప్రభాకర్ జీ వివరించారు ప్రకృతి వైద్యప్రచారానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుఆర్థికంగానోద్బడడంద్వారా సహాయ సహకారాలను అందచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక ప్రకృతి చికిత్సాలయం వుండవలసిన అవసరం ఎంతైనా వున్నదన్న అభిప్రాయాన్ని ప్రభాకర్ జీ వ్యక్తం చేసారు.

గాంధీ స్మారకనిధినుండి కేంద్ర ప్రభుత్వం నుండి ఇక్కడి ప్రకృతి చికిత్సాలయానికి ఆర్థిక సహాయం అందేటట్టు చూడగలనని ప్రభాకర్ జీ వాగ్దానం చేసారు. ప్రతిఒక్కరు ప్రకృతి జీవనాన్ని గడపాలనీ, రుగ్మత ప్రవేశించినపుడు ప్రకృతి చికిత్సద్వారా దానిని నివారించుకొనడానికై ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. కడకు ప్రకృతి చికిత్సాలయం ట్రస్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఆత్మకూరు నాగభూషణంశెట్టి అధ్యక్షత వహించారు. చికిత్సాలయం వైద్యుడు డాక్టర్ వి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

ఆకాశవాణి 26-12-1965 ఆదివారం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి: వైబిల్ నుండి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం 7-30 అమరవాణి (విజయవాడ నుండి రిలే) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 మరాటీ శ్రోతలకు 9-00 బచ్చోంకిలియే 9-30 కన్నడ శ్రోతలకు 10-00 సంగీత కచేరి 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 జాలి వినోదం 3-00 నాటిక (విజయవాడ నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 ఆకాశవాణి వాద్య బృందం 7-45 రాష్ట్ర వికాస వేదికగోష్ఠి 8-15 ఈ మాసపుపాట: శ్రీ శేషూబాయ్ 8-20 నగరవాణి, నగరంలో ఈవారం 8-45 పఠితయపత్రం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 10-30 ఆంగ్లములో వార్తలు 11-00 నేటిభావన, జనగణమన ప్రసారి సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

263.8 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

9-30 నుండి రా: 9-30 వరకు

39.42 మీ (8555 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ 6-30 హైదరాబాదు ఎ వలె 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి అమరవాణి వరూధిని: నాటిక (సంస్కృతం) 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం 9-15 ప్రసార సమాప్తి.

12-30 ఎస్. వి. ఎస్. నారాయణస్ 1-00 రంగవల్లి (హైదరాబాదునుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 నాకావరణ మూచన, ప్రసార సమాప్తి. 3-00 పితల్ కా దర్వాజా (శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారి కథానికకు నాటకీకరణ) నాటకీకరణ, నిర్వహణ: సత్య 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 లలిత సంగీతం, పర్యావరణం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హాద్యబృందం 6-15 ప్రాంతీయవార్తలు 6-25 ప్రస్తుతాంశం హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 విరామ సంగీతం 11-55 ఆంగ్లములో వార్తలు 12-00 నాకావరణ మూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

8-00 హైదరాబాదు ఎ వలె 8-15 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) 9-15 సుబద్ధ సంగీతం: ఎస్. ఎస్. శర్మ 9-30 ప్రహర సమాప్తి.

420.2 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 2-20 హైదరాబాద్ ఎవలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 11-00 నేటి భావన, జనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం, సుప్రభాతం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి అమరవాణి వరూధిని: నాటిక (సంస్కృతం) 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం 9-15 ప్రసార సమాప్తి.

12-30 ఎస్. వి. ఎస్. నారాయణస్ 1-00 రంగవల్లి (హైదరాబాదునుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 నాకావరణ మూచన, ప్రసార సమాప్తి. 3-00 పితల్ కా దర్వాజా (శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారి కథానికకు నాటకీకరణ) నాటకీకరణ, నిర్వహణ: సత్య 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 లలిత సంగీతం, పర్యావరణం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హాద్యబృందం 6-15 ప్రాంతీయవార్తలు 6-25 ప్రస్తుతాంశం హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 విరామ సంగీతం 11-55 ఆంగ్లములో వార్తలు 12-00 నాకావరణ మూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మహబూబ్‌నగర్ జిల్లా కుటుంబనియంత్రణ సంఘ వార్షికోత్సవం

మహబూబ్‌నగర్, డిసెంబర్ 23

రాష్ట్రంలోకుటుంబనియంత్రణక